APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక



**స్థానిక ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట**

6లో



**ప్రపంచం చూపు.. ఎర్రజెండా వైపు!**

7లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 03-11-2024 | సంపుటి : 15 | సంచిక : 122 | పేజీలు : 12 | వెల : 5/-


# టాప్ సీక్రెట్!



- గుట్టుగా బీఆర్ఎస్ పార్టీ సర్వే
- సీఎం రేవంత్ పైనా ప్రశ్నలు
- స్థానిక సమరానికి సన్నద్ధంగా..
- పార్టీల బలాబలాల అంచనా
- హైడ్రా చర్యలపైనా ఆరా
- ప్రైవేటు ఏజెన్సీకి బాధ్యతలు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు త్వరలోనే ఏడాది పూర్తవుతుంది. ఈసందర్భంగా హస్తం పార్టీ సర్కారు పనితీరుపై బీఆర్ఎస్ ఓ రహస్య సర్వేను నిర్వహిస్తోంది. ఇందులో సీఎం రేవంత్‌కు సంబంధించి కూడా పలు ప్రశ్నలు ఉండటం గమనార్హం. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బలంగా ఢీకొనే వ్యూహాన్ని సిద్ధం చేసుకునేందుకే బీఆర్ఎస్ ఈ సర్వేను నిర్వహిస్తోంది. ఓ ప్రైవేటు సంస్థతో ఈ సర్వేను చేయిస్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణలో క్షేత్ర స్థాయిలో ప్రస్తుతం ఎలా ఉన్నాయి? వాటి పనితీరులోని ప్రతికూల అంశాలు ఏమిటి ? ఆయా అంశాలను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్లస్ పాయింట్లుగా ఎలా మార్చుకోవచ్చు? అనేది తెలుసుకునేందుకే గులాబీదళం ఈ సర్వే చేయిస్తోంది. రేవంత్ కాకుండా వేరే వ్యక్తి సీఎం పదవిలో ఉంటే ఎలా ఉంటుంది ? సీఎంగా రేవంత్ రెడ్డి పనితీరు ఎలా ఉంది? ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ ఏ మేరకు అమలు చేశారు? సీఎం రేవంత్ భాష తీరు ప్రతిపక్షాలు కేసీఆర్‌పై చేస్తున్న కామెంట్లతో ప్రజల్లో ఎలాంటి అభిప్రాయం ఉంది? సీఎంగా రేవంత్ కరెక్టేనా?కాంగ్రెస్‌లో ఇతరులు ఎవరైనా సీఎంగా ఉంటే బాగుంటుందా? లితెలంగాణ అభివృద్ధి రేవంత్‌తో సాధ్యమవుతుందా? తెలంగాణకు పరిశ్రమలను తీసుకురావడంలో సీఎం రేవంత్ సఫలం అయ్యారా ? తెలంగాణ నుంచి కంపెనీలు ఇతర రాష్ట్రాలకు

మిగతా 2వ పేజీలో...



## లెక్కలు చూసి బుద్ధి తెచ్చుకోండి

- బీఆర్ఎస్ పాలనపై విమర్శకులకు కేటీఆర్ సలహా
- కేసీఆర్ ప్రతి ఆలోచన వెనక సుదీర్ఘ అధ్యయనం
- అద్భుత స్కీములను స్కాములని ప్రచారమా?
- పసిడి పంటల తెలంగాణ కేసీఆర్ దార్శనికతకు నిదర్శనం

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
పసిడిపంటల తెలంగాణ అద్భుత మైన స్కీములను స్కాములని ప్రచారం చేశారు. కులవృత్తులకు కేసీఆర్ అండగా నిలిచారు. పంటల దిగుబడిలోనే కాదు పశు వృద్ధిలోనూ గణనీయ అభివృద్ధి సాధించామని కేంద్రమే చెబుతోంది దుర్మార్గపు ప్రచారాలను ఇప్పటికైనా ఆపాలి ట్విట్టర్ వేదికగా చురకలంటించిన బీఆర్ఎస్ నేత కేటీఆర్. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన స్కీములను స్కాములని దుష్ప్రచారం చేసిన దుర్మార్గులు ఇకనైనా తీరు మార్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గత పదేండ్లలో తెలంగాణలో వేల కోట్ల అభివృద్ధి జరిగిందని కేంద్రం

మిగతా 2వ పేజీలో...

## పెద్దన్నపై చిర్రుమన్న చిన్నన్న!



- చీకట్లు తొలగించి వెలుగులు నింపుతున్నాం
- ఫోర్త్ సిటీకి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నాం
- పదేళ్ల బీఆర్ఎస్ దుష్పరిపాలనను దిద్దుతున్నాం
- మోడీకి సీఎం రేవంత్ దిమ్మతిరిగే రిప్లై

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల వేళ జాతీయ పార్టీల మధ్య ట్వీట్ల వార్ ముదిరి పాకాన పడింది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల గురించి ప్రధాని నరేంద్రమోదీ చేసిన ట్వీట్‌పై తనదైన శైలిలో రిప్లై ఇచ్చారు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 11 నెలల కాలంలో తాము చేసిన పనులను వివరిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు సీఎం

మిగతా 2వ పేజీలో...

## రేవంత్ ఉన్నడుగా!

- కొత్త సీఎం మాటెందుకు?
- టీపీసీసీ చీఫ్ ఎదురు ప్రశ్న
- బీజేపీ నేత వ్యాఖ్యలపై స్పందన
- బీజేపీ ఆఫీసులో మహేశ్వర్ రెడ్డికే కుర్చీలేదని మహేశ్‌గౌడ్ ఎద్దేవా

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని మార్చి ఆయన స్థానంలో మరొకరికి సీఎం బాధ్యతలు అప్పగిస్తారంటూ శా-సనసభలో బీజేపీ పక్షనేత మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. బీజేపీ కార్యాలయంలో మహేశ్వర్ రెడ్డికి కుర్చీనే లేదన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోందన్నారు. ప్రస్తుతం సీఎం ఉండగా కొత్త సీఎం అనే

మిగతా 2వ పేజీలో...





**వేగుచుక్క వి.టి. అబ్రహం సార్**

2లో

# 5న హైదరాబాద్‌కు రాహుల్ !

- రాజధానిలో సంవిధాన్ సమ్మాన్
- కులగణనపై కీలక ప్రకటనకు చాన్స్
- కులగణనకు వ్యతిరేకంగా బీజేపీ
- చేసి తీరాలనేది రాహుల్ పట్టు
- తెలంగాణలో కులగణనకు ఏర్పాట్లు పూర్తి

**బ్యూరోచీఫ్- నీలగిరివార్త :**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనకు నవంబర్ ఐదో తేదీన రానున్నారు.సంవిధాన్ సమ్మాన్ అనే కార్యక్రమాన్ని రాహుల్ దేశవ్యాప్తంగా చేపట్టారు. అందులో బాగంగా హైదరాబాద్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు దగ్గరగా ఉండేందుకు కొత్త కొత్త కార్యక్రమాల పేరిట ప్రజల్లో ఉండేందుకు ప్రయత్నం చేస్తోంది. నిత్యం ప్రజలు, కార్యకర్తలతో దగ్గరయ్యేందుకు రాహుల్ గాంధీ ప్రయత్నాలు చేస్తున్నారు. సంవిధాన్ సమ్మాన్లో ప్రధానంగా రాహుల్ గాంధీ కులగణనపై ప్రసంగిస్తున్నారు. తెలంగాణలో కులగణనకు ఏర్పాట్లు



పూర్తయ్యాయి. ఈ క్రమంలో ప్రజలకు సందేశం ఇచ్చేందుకు ఆయన రానున్నారు.

**కులగణన చేపట్టాల్సిందే..**
కులగణనను బీజేపీ వ్యతిరేకిస్తోంది. కానీ రాహుల్ చేసి తీరాలంటున్నారు ఇప్పటి వరకూ వివిద ఉత్తరాది రాష్ట్రాల్లో జరిగిన సంవిధాన్

మిగతా 2వ పేజీలో...

# పొంగులేటి పేల్చిన 'టైం' బాంబ్!

- పేలే సమయంలో పేలుతుందని వెల్లడి
- 2, 3 రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు
- బీఅర్ఎస్ టైంలో గృహ నిర్మాణశాఖ నిర్వీర్యం
- మొదటిదశలో నాలుగు లక్షల ఇళ్లు నిర్మాణం
- నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ పథకం
- సిఫార్సులకు ఛాన్స్ లేదన్న మంత్రి పొంగులేటి
- గ్రామసభల ద్వారా లబ్ధిదారులు ఎంపికని స్పష్టం



2లో







# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- వైయస్ షర్మిలారెడ్డి
- ఎర్రగొండపాలెం అసెంబ్లీ సమన్వయకర్తగా డా.చిలకా అనిల్ కుమార్
- మార్కాపురం అసెంబ్లీ సమన్వయకర్తగా షేక్ సైదా
- దర్శి అసెంబ్లీ సమన్వయకర్తగా కైపు వెంకట కృష్ణారెడ్డి
- ఒంగోలు అసెంబ్లీ సమన్వయకర్తగా బి.రమేష్ బాబు
- సంతనూతలపాడు అసెంబ్లీ సమన్వయకర్తగా పాలపర్తి విజేష్ రాజ్
- కందుకూరు అసెంబ్లీ సమన్వయకర్తగా సయ్యద్ గౌస్ మొహిద్దిన్

2లో



## మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ట్రాక్టర్, బైకుఢీ.. నలుగురు మృతి
- మృతులు ఒకే ఫ్యామిలీ

2లో



# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- వైయస్ షర్మిలారెడ్డి
- ఎర్రగొండపాలెం అసెంబ్లీ సమన్వయకర్తగా డా.చిలకా అనిల్ కుమార్
- మార్కాపురం అసెంబ్లీ సమన్వయకర్తగా షేక్ సైదా
- దర్శి అసెంబ్లీ సమన్వయకర్తగా కైపు వెంకట కృష్ణారెడ్డి
- ఒంగోలు అసెంబ్లీ సమన్వయకర్తగా బి.రమేష్ బాబు
- సంతనూతలపాడు అసెంబ్లీ సమన్వయకర్తగా పాలపర్తి విజేష్ రాజ్
- కందుకూరు అసెంబ్లీ సమన్వయకర్తగా సయ్యద్ గౌస్ మొహిద్దిన్

**బ్యూరో ఇంచార్జి (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) - నీలగిరివార్త :**
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వై-యస్ షర్మిలారెడ్డి శనివారం నాడు విజయవాడలో గల ఆంధ్రరత్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మొదటి సమన్వయ కర్తల లిస్టులో భాగంగా 62 అసెంబ్లీ నియోజకవర్గాలకు సమన్వయకర్తలను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా వైయస్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ బలోపే తానికి ప్రతిఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని,రానున్న జమిలీ ఎన్నికల్లో తిరిగి దేశప్రధానమంత్రిగా చేసేందుకు వీలుగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేవేందుకు అంకితభావంతో పనిచేయాలని షర్మిలారెడ్డి పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు " డాక్టర్ చిలక అనిల్ కుమార్ "కు పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ఆదేశాల ప్రకారంగా అదనపు బాధ్యతలుగా "ఎర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వ యకర్తగా "ఎంపికైన డాక్టర్ చిలక అనిల్ కుమార్ మరియు మార్కా పురం అసెంబ్లీ సమన్వయకర్తగా షేక్ సైదాను, దర్శి అసెంబ్లీ సమ న్వయ కర్తగా కైపు వెంకట కృష్ణారెడ్డిను,ఒంగోలు అసెంబ్లీ సమన్వయకర్తగా బి.రమేష్ బాబును, సంతనూతలపాడు అసెంబ్లీ సమన్వయకర్తగా పాలపర్తి విజేష్ రాజ్ , కందుకూరు అసెంబ్లీ సమన్వయకర్తగా సయ్యద్ గౌస్ మొహిద్దిన్ లకు కాంగ్రెస్ శ్రేణులు హర్ధిక శుభాకాంక్షలు తెలిపారు.



# పదోన్నతిపై వెళ్తున్న రాజేశ్వర్ రెడ్డికి సన్మానం..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
మందమర్రి ఏరియాలో విధులు నిర్వహించి బదిలీ పై భూపాలపల్లికి వెళ్తున్న ఏనుగు రాజేశ్వర్ రెడ్డిని శనివారం ఐఎన్టీయుసి నాయకులు కంపెల్లి సమయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమయ్య మాట్లాడుతూ గత రెండేళ్లుగా ఏరియాలో ఎస్.ఓ.టూ.జీఎం బాధ్యతలు నిర్వహించి జీఎం పదోన్నతి పై భూపాలపల్లికి వెళ్ళడం సంతోషంగా ఉ ందని అన్నారు. ఏరియాలో కార్మికుల సమస్యలు పరిష్కరిస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా రాజేశ్వర్ రెడ్డి నిలిచారని గుర్తు చేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు రాయపర్తి శ్రీనివాస్, పానుగంటి వెంకటస్వామిలు ఉన్నారు.



# మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ట్రాక్టర్, బైకుఢీ.. నలుగురు మృతి
- మృతులు ఒకే కుటుంబ సభ్యులు
- బంధువుల్లో తీవ్ర విషాదం

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
మెదక్ జిల్లాలోశనివారం సాయంత్రం ఘోర ప్రమాదం జరిగింది. బైకును ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. మనోహరాబాద్ మండలం పోతారం వద్ద ఈ ప్రమాదం జరిగింది. పోతారం గ్రామానికి చెందిన మన్నె ఆంజనేయులు తన మరదలు లత, ఆమె ఇద్దరు పిల్లలు సహస్ర, శాన్వితో కలిసి శభాష్‌పల్లి వైపు బైకుపై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ వీరిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లత, ఆమె ఇద్దరు పిల్లలు అక్కడికక్కడే మృతి చెందారు. ఆంజనేయులు చికిత్స పొందుతూ మృతి చెందాడు. స్థానిక రోడ్లపై రైతులు ధాన్యం ఆరబోశారు. దీంతో వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందిగా మారింది. ఈ కారణంగానే ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చనిపోవడంతో స్థానికంగా విషాదఛాయలు అలుముకున్నాయి.

# వేగుచుక్క వి.టి. అబ్రహం సార్

ఎక్కడో కేరళ రాష్ట్రంలో పుట్టి ఉన్నత విద్యనభ్యసించి పశ్చిమ బెంగాల్ కలకత్తా, ధన్ బాద్ ప్రాంతాల్లో ఉన్నత స్థాయి ఉద్యోగం నిర్వహిస్తూ అక్కడి సంఘటిత అసంఘటిత కార్మికులను చూసి చలించిన హృదయం తనది. అణచి వేతలు, అన్యాయాలు, అక్రమాలతో నిండి ఫ్యూడలిజాన్నికి కేంద్ర బిందువైన కత్తుల బోను లాంటి కాలరీ ప్రాంతంలో గొంతెత్తి మాట్లాడలేని గొంతులకు గొంతుకై హత్యకు గురైన స్వర్గీయ వి.టి. అబ్రహం సార్ పై నీలగిరి వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం..



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
సింగరేణి బొగ్గు గని కార్మికులు అనుభవిస్తున్న అనేక హక్కులు కోసం చివరి శ్వాస వరకు పోరాడి కిరాయి ఏజెన్సీ దుండగుల చేతిలో హత్యకు గురైన కార్మిక సంఘం నాయకులు వి.టి. అబ్రహం పోరాట పటిమ త్యాగం ఆదర్శప్రాయం, అజరామరం. కార్మికుల వేగు చుక్క ధృవతార నేల రాలి సోమవారం 4.11.2024 నాటికి నలభై ఒక్క ఏళ్ల కావస-్తున్నది. సిరుల తల్లి సింగరేణమ్మ ఒడిలో పురుడు పోసుకున్న యువ కార్మికులకు నేడు దిశానిర్దేశం చేస్తున్న కొద్దిమంది గని కార్మికులు లేదా కార్మిక ప్రాంతంలో చీకటి చరిత్ర తెలిసిన వారు ఎవరైనా కామ్రేడ్ వి.టి. అబ్రహం పేరు చెబితే వెంటనే ఆనందబాష్పాలతో కంటతడి పెట్టి దుఃసాగరంలో మునిగిపోయే వారు కోల్ బెల్ట్ వ్యాప్తంగా నేటికీ అనేకులు కనిపిస్తారు. సామాన్య వ్యక్తిగా మొదలైన తన ప్రస్థానం అంచెలంచెలుగా ఎదిగి కార్మిక శక్తిగా ఎఐటియుసి కేంద్ర కార్యదర్శిగా వి.టి. అబ్రహం సింగరేణి చీకటి సూర్యులకు చేసిన సేవలు నేటికి చిరస్మరణీయంగా నిలిచాయి అంటే అతిశయోక్తి కాదు. అబ్రహం పేరిట పాఠశాలను, కార్మిక బస్తీలను స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది అంటే అర్థం చేసుకోవచ్చు కార్మిక ప్రాంత ప్రజల ఎంతగా ప్రేమించారో అబ్రహంను. కేరళ రాష్ట్రంలోని పథనంతిట్ట జిల్లా ఐరూర్ గ్రామంలో 21-11-1944 లో జన్మించిన వి.టి. అబ్రహం తన ప్రాథమిక విద్య నుండి ఇంటర్మీడియట్ వరకు కేరళ రాష్ట్రంలోనే చదువుకున్నారు. ఉన్నత విద్య నిమిత్తం జార?ండ్ రాష్ట్రానికి వెళ్లిన అబ్రహం చదువుల అనంతరం ధన్ బాద్ లోనే మైనింగ్ ఉన్నత అధికారిగా విధులు నిర్వహించారు. అనునిత్యం కాంట్రాక్టర్ల జులుంకు బలి అవుతున్న కార్మికులను, పూట గడవని కూలీలను చూసి అవినీతి వ్యవస్థతో రాజీపడలేక తన ఉద్యోగానికి రాజీనామా చేసి అబ్రహం అక్క బావ నివాసం ఉండే కోల్ బెల్ట్ మందమర్రికి చేరుకున్నారు. కత్తుల బోను లాంటి కాలరీ ప్రాంతంలో ఎక్కడ చూసిన అణచివేత, అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, మహిళల పై అత్యాచారాలు చివరకు హత్యల లాంటి ఘటనలు సర్వసాధారణం అయిన ఫ్యూడల్ కాలం అది. అణచివేతలకు గురవుతున్న శ్రమజీవులకు కేంద్రబిదువు అయిన కోల్ బెల్ట్ మందమర్రిలో కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొందరు య-ువకులు కోల్ బెల్ట్ వ్యాప్తంగా జరుగుతున్న గూండాయిజం పై అప్పటికే తిరుగుబాటు చేయసాగారు. కేవలం వేళ్ళమీద లెక్కపెట్టే జీతభత్యాలతో బ్రతుకు ఈడుస్తున్న కార్మికులు వారి కుటుంబికులను పోషించడం, పిల్లలను చదివించడం అత్యంత కష్టతరమైన పరిస్థితులు



ఉండే రోజుల్లో ఉన్నత విద్యనభ్యసించిన అబ్రహం కార్మికుల సమస్యల పైన యువకులతో కలిసి సమరశంఖం మ్రోగించారు. అక్షరాస్యత అంతంతమాత్రంగానే ఉన్న సమయంలో కార్మికులు అధికారులకు అందించే ఆర్జీల దగ్గర నుండి మొదలుకొని కార్మిక ప్రాంతాలలో ఎవ్వరికీ ఏ చిన్న కష్టం వచ్చిన వెంటనే సైకిల్ పై ప్రత్యక్షమై వారి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు పాటుపడే వారు దరఖాస్తులు, ఫిర్యాదులు రాసి ఇచ్చే వారు. మందమర్రి సి.ఎస్.పి బొగ్గు లోడింగ్ కాంటా వద్ద 1979 బొగ్గు లోడింగ్ చేసే కార్మికులను భూస్వాముల గుండాల అక్రమ వసూళ్లకు పాల్పడుతూ కార్మికులపై భౌతికదాడులు చేస-్తున్నారని తెలుసుకున్న వి.టి. అబ్రహం గూండాలను ప్రశ్నించగా దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనతో నల్ల నేల ఒక్కసారిగా భగ్గుమంది. మరుసటి రోజు ఉదయం కార్మికులు మందమర్రి కేకే5 గని నుండి కార్మిక వాడల గుండా ర్యాలీగా ప్రజలు పెద్ద ఎత్తున చేరి పాల్గొన్నారు. అప్పటికే గూండాల చర్యలకు ధన నష్టం, మాన నష్టం, ప్రాణ నష్టంతో చివరకు స్వేచ్ఛగా జీవించే హక్కును కోల్పోయిన ప్రజలు సీఎస్పీ ఘటనతో వారిలోని ఆగ్రహం కట్టలు తెంచుకునేలా చేసింది. ర్యాలీగా బయలుదేరి వెళ్లే క్రమంలో భూస్వామికి చెందిన సినిమా థియేటర్ ప్రజల కంట పడింది. గూండాలకు ముఖ్య కేంద్రమైన సినిమా థియేటర్ ను, కార్మికుల రక్తం పీల్చే భూస్వాముల సారాయి బట్టీలను కార్మికులు, మహిళలు క్షణంలో అగ్నికి ఆహుతి చేశారు. అటు పిమ్మట హైదరాబాద్ నాగపూర్ జాతీయ రహదారి పాత బస్టాండ్ వైపు సాగారు. జాతీయ రహదారి వద్దకు ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకోవడం అప్పటికే అక్కడికి చేరుకున్న పోలీసులు ఎలాంటి హెచ్చరికలు లేకుండా ఒకసారిగా కాల్పులు జరపడంతో ఆరుగురు కార్మికులు అక్కడికక్కడే మృతిచెందారు. పద్దెనిమిది మందికి పైగా తుపాకీ గుళ్ళు తాకినట్లు వారిలో కొందరు నేటికి తీవ్ర అనారోగ్యంతో సజీవ సాక్ష్యంగా ఉ న్నవారు లేకపోలేదు. కార్మికులపై జరిగిన నాటి దాడి అంత ప్రాణ నష్టం దేశంలో ఎక్కడజరగలేదని సింగరేణి కార్మికులపై జరిగిన కాల్పులు నేటికీ అగ్రభాగాన నిలిచిపోయాయని మాజీ కార్మికులు చెప్పుకోవడం కనిపిస్తుంది. కార్మికుడి మరణానంతరం కార్మికుడి కుమారుడుకి లేదా అతని భార్యకు ఉపాధి చూపించాలని సింగరేణి యాజమాన్యంతో రాజీలేని పోరాటం చేశారు. అధికారులతో చర్చలు జరుపుతున్న అబ్రహంను కొన్ని చోట్ల కొన్ని సందర్భాల్లో ధరించిన మాసిన వస్త్రాలను తెగిన చెప్పులతో ఉండడం చూసి సమావేశం నుండి బయటికి వెళ్ళి పోవలసిందిగా ఓ ఉన్నత స్థాయి అధికారి చెప్పారట. మారు మాట్లాడకుండా బయటకు వెళ్లి కార్మికులతో మాట్లాడుతున్న అబ్రహం ఎవ్వరో తెలుసుకున్న నదురు అధికారి నేరుగా వచ్చి క్షమాపణలు కోరారట. కార్మిక ప్రాంతంలో అణచివేతలకు కాలం చెల్లుతుండడంతో ప్రతీకారంతో రగిలిపోతున్నా భూ స్వామి తమ ఉనికిని చాటుకునేందుకు కిరాయి హంతకులు, నరహంతక నక్సలైట్లకు సూపరి ఇచ్చారు. 1984 నవంబర్ 4వ తేదీన మందమర్రి రామన్ కాలనీలోని అబ్రహం నివాసంలో భార్య ఓమన అబ్రహం, కూతురు బ్లేసి అబ్రహం, కుమారుడితో కలిసి భోజనం చేస్తున్న సమ-యంలో అబ్రహంను కత్తులు గొడ్డలితో నరికి హత్య చేశారు. భూ గర్భంలో రాకాసి బొగ్గు గనులలో నిత్యం శ్రమించే కార్మిక హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి మృతదేహాన్ని చూసి యావత్ కార్మిక ప్రాంతం చెమ్మగిల్లింది. కార్మికుల కోసం ప్రాణాలు సైతం గడ్డి పరకలా వదిలిన నేత కేవలం రెండు జతల దుస్తులతో కాలం వెళ్లదీసేవారంటే అర్థం చేసుకోవచ్చు. అబ్రహం మృతదేహం వద్ద వెలిగించేందుకు రెండు అగర్బత్తీలు, పిడికెడు బియ్యం కు సైతం నోచుకోని నిరుపేద నేత మృతదేహాన్ని సందర్శించేందుకు లక్షకు పైగా ప్రజలు రాగ అంతిమయాత్రలో సుమారు డెబ్బై వేల మందికి పైగా కార్మికులు, ప్రజలు పాల్గొనటం సింగరేణి చరిత్రలో అదే మొదటిసారి చివరిసారి కూడా...

# పెద్దన్నపై చిర్రుమన్న చిన్నన్న!

మొదటిపేజీ తరువాయి..
రేవంత్. పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన దుష్పరిపాలన సరి చేస్తూ వస్తున్నట్లు రాసుకొచ్చారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేశామని, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ పంపిణీ అందులో పేర్కొన్నారు. తెలంగాణలో బాధ్యతలు స్వీకరించిన రెండు రోజుల్లో తెలంగాణ ప్రభుత్వం రెండు వాగ్దానాలను అమలు చేసిందన్నారు. ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రజలకు 10 లక్షల వరకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాకముందే ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతుకి భరోసా ఇస్తూ రుణమాఫీని అమలు చేశామన్నారు. దీనిద్వారా దాదాపు 22 లక్షల 22 వేల మంది రైతులకు రెండు లక్షల వరకు రుణాలన్నీ మాఫీ చేశామని వెల్లడించారు. కేవలం 25 రోజుల్లో 18 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసిన విషయాన్ని వివరించారు. భాజపా పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో కేవలం 500 రూపాయలకే సిలిండర్ ఇస్తున్నామని గుర్తు చేశారు. ఇప్పటి వరకు 1.31 కోట్లకు లబ్ది పొందారని వివరించారు. దాదాపు 43 లక్షల మందికి సిలిండర్ పథకం ద్వారా లబ్ది చేకూరిందన్నారు. మరో స్కీమ్ గురించి వివరించారు సీఎం రేవంత్‌రెడ్డి. 200 యూనిట్ల వరకు గృహ విద్యుత్ ఛార్జీ లేకుండా ఉచితవిద్యుత్ అందిస్తున్నామని అన్నారు. ఈ విషయంలో మహిళలు మా ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలంగా ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం 11 నెలల్లో 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టామన్నారు. అందులో గ్రూప్1, 2, 3, 4 పోస్టులు ఉన్నాయని వివరించారు. ఇది ఏ బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం చేయని రికార్డుగా వర్ణించారు. స్కూల్ విద్యార్థులను గత ప్రభుత్వ విస్మరించిందని, దశాబ్దం తర్వాత సంక్షేమ హాస్టళ్లలో డైట్, కాస్మోటిక్ ఛార్జీలను 40 శాతానికిపైగా పెంచామన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన మూసీ నది పునరుజ్జీవానికి శ్రీకారం చుట్టామన్నారు. దాన్ని పునర్వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని రాసుకొచ్చారు. 10 ఏళ్లలో ఆక్రమణలకు గురైన సరస్సులు, చెరువులను పరిరక్షిస్తున్నామని వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఒక్క చెరువు ఆక్రమణకు గురికాలేదన్న విషయాన్ని నొక్కి వక్కానించారు. ప్రస్తుతమున్న మూడు నగరాలు కాకుండా ఫోర్త్ సిటీ నిర్మాణానికి ప్లాన్ చేస్తున్నామని, మాస్టర్ ప్లాన్ ఖరారు కావాల్సి ఉందన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, స్పోర్ట్స్ యూనివర్శిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చుస్తున్నామని అందులో ప్రస్తావించారు.

# రేవంత్ ఉన్నడుగా!

మొదటిపేజీ తరువాయి..
ప్రస్తావన ఎందుకు వస్తుందన్నారు. అసలు మహేశ్వర్ రెడ్డికి కాంగ్రెస్ విషయాలు ఎలా తెలుస్తాయన్నారు. ఈ నెల 6 లేదా 7 వ తేదిన కుల గణనపై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల హామీలపై మాట్లాడిన విషయాలను కొందరు వక్రీకరిస్తున్నారని అన్నారు. ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

**దేశవ్యాప్త కులగణనకు వినతి**

దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. దేశంలో ఎవరు ఎంత జనాభా ఉంటే అంతే ఫలాలు అందాలని రాహుల్ గాంధీ భావించారని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు. కులగణన పై ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతోందని తెలిపారు. కుల గణనపై కుల సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, మేధావులతో రాహుల్ గాంధీ సమావేశం అవుతారనితెలిపారు. ఈ నెల 5 వ తేదిన బోయిన్ పల్లి ఐడియాలజీ సెంటర్ లో సాయంత్రం 4 గంటలకు రాహుల్ గాంధీ కుల, విద్యార్థి సంఘాల నాయకుల సమావేశం అవుతారని వెల్లడించారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సర్వే లో పాల్గొనాలని టీపీసీసీ చీఫ్ కోరారు.

**రేవంత్ ఉండగా కొత్త సీఎం ఎందుకు?**

సీఎం రేవంత్ రెడ్డి ఉండగా మళ్ళీ కొత్త సీఎం ప్రస్తావన ఎందుకు వస్తుందన్నారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డికి బీజేపీలో కనీస గౌరవం లేదని, బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయనకు సీటు కూడా లేదన్నారు. కేంద్రంలో బీజేపీ ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదన్నారు. టీపీసీసీ ఆధ్వర్యం లో ఈనెల 6 లేదా 7వ తేదీన అఖిల పక్ష సమావేశం ఏర్పాటుచేసి కుల గణనతో పాటు అనేక అంశాలపై అన్ని పార్టీల అభిప్రాయాలను తీసుకుంటామన్నారు.

**మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఆగ్రహం**

తెలంగాణ సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డిని వచ్చే ఏడాది మారుస్తారని, ఆయన స్థానంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లేదా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని సీఎం చేస్తారంటూ మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ నేత వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యల్లో వాస్తవం లేదని కాంగ్రెస్ నేతలు ఖండిస్తున్నారు.

# పొంగులేటి పేల్చిన 'టైం' బాంబ్!

- పేలే సమయంలో పేలుతుందని వెల్లడి
- 2, 3 రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు
- బీఆర్ఎస్ టైంలో గృహ నిర్మాణశాఖ నిర్వీర్యం
- మొదటిదశలో నాలుగు లక్షల ఇళ్లు నిర్మాణం
- నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ పథకం
- సిఫార్సులకు ఛాన్స్ లేదన్న మంత్రి పొంగులేటి
- గ్రామసభల ద్వారా లబ్ధిదారులు ఎంపికని స్పష్టం



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడారు. రెండు మూడు రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోస్తామని, మొదటి దశలో నాలుగు నుంచి ఐదు లక్షల ఇళ్ళు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక ఐదు లేదా ఆరు తేదీలనుంచి ఉంటుందని లబ్ధిదారులతోనే ఇల్లునిర్మింపజేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. పట్టణ ప్రాంతాల్లో మాత్రం కాంట్రాక్టు అప్పగిస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. నిజమైన లబ్ధిదారులను మాత్రమే ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక చేయడం జరుగుతుందని, సిఫారసులకు తావులేదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కింద నాలుగు విడుతల్లో ఐదు లక్షల రూపాయలు చెల్లిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. మొదటి విడతలో 1లక్ష, రెండవ విడతలో 1.25 లక్షలు, మూడవ విడతలో 1.75 లక్షలు, నాలుగవ విడతలో 1లక్ష రూపాయలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇంటి స్థలంలేని వారికి ప్రభుత్వ స్థలం ఇస్తామని, 400 చదరపు అడుగుల్లో ఇంటి నిర్మాణం ఉంటుందని చెప్పారు. గృహ నిర్మాణ శాఖ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్తిగా నిర్వీర్యం అయ్యిందన్న పొంగులేటి ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రత్యేక యాప్ రూపొందించామని, గ్రామ సభల ద్వారా ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో రాజకీయ ప్రమేయం ఉండదని, పేదవారిలో కడుపేదలకు ముందు ఇండ్ల కేటాయింపు ఉంటుందని, ఈనెల 28లోపు మొదటి దశ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేస్తా మని పొంగులేటి చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, నాలుగు రాష్ట్రాల నుంచి ఈ పథకంపై అధ్యయనం చేశామని చెప్పారు. గ్రీన్ ఛానల్ ద్వారా లబ్ధిదారులకు డబ్బు చెల్లిస్తామని అన్నారు. తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాం శంగా మారిన పొలిటికల్ బాబ్ విషయం పైనా పొంగులేటి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బాంబ్ పేలే సమయంలో పేలుతుందని పేర్కొన్నారు.

# టాప్ సీక్రెట్!

మొదటిపేజీ తరువాయి..
వెళ్లిపోవడానికి కారణాలు ఏమిటి? నిరుద్యోగులకు, విద్యార్థులకు సీఎం రేవంత్ భరోసా ఇవ్వగలిగారా ? హైదరాబాద్ తరహాలో తెలంగాణలోని ఇతర జిల్లాల్లోనూ హైడ్రా తరహా వ్యవస్థ ఏర్పాటుపై ప్రజలు ఏమనుకుంటున్నారు ? లిమూసీ పరివాహక ప్రాంతంలోని అక్రమ నిర్మాణాల కూల్చివేతపై ప్రజల అభిప్రాయం ఎలా ఉంది ? రామన్నపేటలో అదానీ సిమెంట్ కంపెనీ ఏర్పాటుపై ఆ ప్రాంత ప్రజలు ఏమనుకుంటున్నారు? అనే ప్రశ్నావళితో సర్వే నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నివేదిక వచ్చాకే కేటీఆర్ పాదయాత్ర ఉండొచ్చనే అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి.

# 5న హైదరాబాద్‌కు రాహుల్ !

మొదటిపేజీ తరువాయి..
సమ్మాన్ కార్యక్రమాల్లో కులగణనకు అనుకూలంగా ప్రచారం చేశారు. దేశ జనాభాలో 90 శాతం మంది ఇప్పటికీ వ్యవస్థకు దూరంగా మిగిలిపోయారని రాహుల్ అంటున్నారు. వారికి తగిన స్థాయిలో భాగస్వామ్యం లభించాలంటే కులగణన తప్పనిసరి అని వాదిస్తున్నారు. దేశంలోని పారిశ్రామికవేత్తల్లో ఎస్సీ, ఎస్టీ, గిరిజన కమ్యూనిటీలకు ప్రాతినిధ్యం తక్కువగా ఉందని ప్రతిభ ఉన్నప్పటికీ వారికి పాలనా వ్యవస్థలో భాగస్వాములయ్యే అవకాశం కింది కులాలకు రావడం లేదన్నారు. అందువల్లే తాము కులగణన చేపట్టామని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు చేపడుతున్న కులగణన అంటే అది కేవలం కులాల లెక్కలు కాదు. ప్రభుత్వ విధానాల రూపకల్పనకు పునాది అని రాహుల్ గాంధీ చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన జరుపుతుందని, రిజర్వేషన్లపై 50శాతం పరిమితిని తొలగిస్తుందని సంవిధాన్ సమ్మాన్ కార్యక్రమాల్లో రాహల్ చెబుతున్నారు.

**తెలంగాణలో ఏర్పాట్లు పూర్తి**

తెలంగాణలోనూ కులగణనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈక్రమంలో రాహుల్ గాంధీ బోయినపల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్లో పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం కావడంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా చిన్నతప్పు లేకుండా కులగణన చేసేందుకు యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నారు. నవంబర్ 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా కుల గణన ప్రక్రియ మొదలుకానుంది. అయితే ఈ సమగ్ర కుటుంబ సర్వే ఎవరు చేస్తారు, ఎలా చేస్తారు అనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. స్కూలు టైమింగ్స్ పూర్తయ్యాక ఉపాధ్యాయులు రోజుకు 5 నుంచి 7 ఇళ్లల్లో సమగ్ర సర్వే చేయనున్నారు. అందుకే ఐదో తేదీనే రాహుల్ గాంధీ సందేశం ఇవ్వనున్నారు.

# లెక్కలు చూసి బుద్ధి తెచ్చుకోండి

మొదటిపేజీ తరువాయి..
ప్రకటించిన లెక్కలను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలని శనివారం ట్విట్టర్ వేదికగా చురకలంటించారు. కళ్లముందు ఆవిష్కృతమైన ఈ అద్భుతాలను చూసి ఇప్పటికైనా మారాలని అన్నారు. పంటల దిగుబడిలోనే కాదు,పశు సంపద లోనూ గత పదేండ్లు పండగేనని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. కులవృత్తులకూ కేసీఆర్ కొండంత అండగా నిలవడంతోనే పశుసంపద లో గణనీయవృద్ధి సాధించని తెలిపారు. గ్రామీణ తెలంగాణలో ఉపాధి పెంచాలనే తపన, సంపద సృష్టిలో అందరినీ భాగస్వామ్యం చేయాలనే తాపత్రయం గులాబీ దళపతి కేసీఆర్‌కు ఉందని వెల్లడించారు.

**కేసీఆర్ ప్రతి ఆలోచన వెనక సుదీర్ఘ అధ్యయనం**

తెలంగాణలో ఉన్న డిమాండ్‌కు తగ్గట్టుగా ఇక్కడే మాంసం, పౌల్ట్రీ ఉ త్పత్తులు పెంచే ప్రయత్నం చేశామని కేటీఆర్ తెలిపారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రతినిత్యం వచ్చే వందలాది లారీల దిగుబడికి గత పదేండ్లలో కళ్లెం వేశాయని చెప్పారు. ప్రతి ఆలోచన వెనక ఒక సుదీర్ఘ అధ్యయనం ఉందని, కేసిఆర్ లక్ష్యం ఆరోగ్య తెలంగాణ నిర్మాణమని స్పష్టం చేశారు. నేడు గొర్లు, చేప పిల్లల పంపిణీని నిలిపేసి కులవృత్తులను రూపుమాపే కుట్రలు చేస్తున్న పాలకులారా కేంద్రం లెక్కలు చూసైనా బుద్ధితెచ్చుకోవాలని ఎక్స్ వేదికగా సూచించారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
ఆదివారం 3-11-2024





## దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేత

**దీపం పథకం కింద బుక్ చేసుకున్న లబ్ధిదారులకి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందజేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**



ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతి నిది

జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఉన్న హెచ్‌పి గ్యాస్ కంపెనీ నందు దీపం 2 కార్యక్రమం లో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు . పోలవరం నియోజకవర్గంలో దీపం – 2 పథకం ద్వారా అర్హులైన మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల ని అందజేసిన లిస్థానిక శాసనసభ్యులు చిర్రి బాలరాజు .ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు పసుపులేటి రాము , సుంకవల్లి సాయి , చాట్రాతి ప్రసాద్ , గ్యాస్ డీలర్ పైదా దుర్గా , నాలి శ్రీను మరియు ఎన్‌డిఎ పట్టణ, మండల,స్థానిక నాయకులు, మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఆర్టీసీ డ్రైవర్ హాజీ బాబా మృతి

**భౌతికాయనకి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెస్ రెడ్డి మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న**





ఎమ్మిగనూరు నీలగిరి వార్త (02 నవంబరు)

ఎమ్మిగనూరు పట్టణం ఆర్టీసీ డ్రైవర్ హాజీ బాబా వయసు 52 సంవత్సరాలు గుండెపోటుతో మరణించాడు ఎమ్మినూరు ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నారు ఇతనకు భార్య ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నాడు హాజీ బాబా మృతి పట్ల స్నేహితుడు ఎమ్ ఎస్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కన్నీటి పర్యంతమై దిగ్భ్రాంతికి లోనయ్యారు హాజీ బాబా గృహానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి మనోధైర్యంగా ఉండాలని చెప్పి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో చాకలి బద్రి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నదోనాల గ్రామంలో రెండు ఇండ్లలో చోరీ




పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 2.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, చిన్న దోర్నాల గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి, ఇంటి లో ఎవరు లేని సమయంలో గుర్తుతెలియని దొంగలు పడి రెండు ఇండ్లలో ఇంటి తాళాలు పగలగొట్టి, బీరువా తాళాలు పగలగొట్టి, బీరువాలో ఉన్న బంగారము, వెండి, దొంగలించుకు వెళ్లారు. సమాచారం తెలిసిన వెంటనే దోర్నాల ఎస్సై వి.మహేష్ తన సిబ్బందితో చిన్న దోర్నాల గ్రామం వెళ్లి దొంగతనం జరిగిన రెండు ఇండ్లను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బెల్టు షాపులపై దాడి, అక్రమముగా మద్యం విక్రయిస్తున్న, మహిళ అరెస్ట్




పెద్ద దోర్నాల నవంబర్ 2.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం పరిధిలోని పెద్ద బొమ్మలాపురం గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న పెద్దదోర్నాల ఎస్ఐ వి.మహేష్ తన సిబ్బందితో బెల్ట్ షాప్ పై దాడి చేసి, తిరుపతమ్మ అనే మహిళ వద్దనుండి 21 క్వార్టర్ బాటిల్స్ ను స్వాధీనపరచుకొని మద్యం బెల్ట్ షాపును సీజ్ ఎస్ ఐ వి. మహేష్ చేశారు. కేసు నమో చేసినట్లు పెద్ద దోర్నాల ఎస్సై వి.మహేష్ తెలియజేశారు. ఎస్ ఐ వి. మహేష్ మాట్లాడుతూ రాబడినసమాచారం మేరకు పెద్ద బొమ్మల పురం గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న అక్రమంగా మద్యం నిల్వ కలిగి ఉన్న, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ దాడుల్లో ఎస్ ఐ వి.మహేష్. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : వైయస్ షర్మిలారెడ్డి

**ఎర్రగొండపాలెం అసెంబ్లీ సమన్వయకర్తగా డాక్టర్ చిలకా అనిల్ కుమార్**

**మార్కాపురం అసెంబ్లీ సమన్వయకర్తగా షేక్ సైదా**

**దర్శి అసెంబ్లీ సమన్వయకర్తగా కైపు వెంకట కృష్ణారెడ్డి**

**ఒంగోలు అసెంబ్లీ సమన్వయకర్తగా రమేష్ బాబు**

**సంతనూతలపాడు అసెంబ్లీ సమన్వయకర్తగా పాలపర్తి విజేష్ రాజ్**

**కందుకూరు అసెంబ్లీ సమన్వయకర్తగా సయ్యద్ గౌస్ మొహిద్దిన్**

బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి శనివారం నాడు విజయ వాడలో గల ఆంధ్రరత్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాల యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మొదటి సమన్వయ కర్తల లిస్టులో భాగంగా 62 అసెంబ్లీ నియో జకవర్గాలకు సమన్వయకర్తలను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా వైయస్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ బలోపేతానికి ప్రతిఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయా లని, రానున్న జమిలీ ఎన్నికల్లో తిరిగి దేశప్రధాన మంత్రిగా చేసేందుకు వీలుగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేఏందుకు అంకిత భావంతో పనిచేయాలని షర్మిలారెడ్డి పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు "డాక్టర్ చిలక అనిల్ కుమార్ "కు పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ఆదేశాల ప్రకారంగా అదనపు బాధ్యతలుగా "ఎర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తగా "ఎంపికైన డాక్టర్ చిలక అనిల్ కుమార్ మరియు మార్కాపురం అసెంబ్లీ సమన్వయకర్తగా షేక్ సైదాను,దర్శి అసెంబ్లీ సమన్వయకర్తగా కైపు వెంకట కృష్ణారెడ్డిను,ఒంగోలు అసెంబ్లీ సమన్వయకర్తగా బి.రమేష్ బాబును, సంతనూతల



పాడు అసెంబ్లీ సమన్వయకర్తగా పాలపర్తి విజేష్ రాజ్ ,కందుకూరు అసెంబ్లీ సమన్వయకర్తగా సయ్యద్ గౌస్ మొహిద్దిన్‌లకు కాంగ్రెస్ శ్రేణులు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

## కస్తూర్బా బాలికల పాఠశాలలో మెడికల్ క్యాంపు



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 2.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలంలోని, కస్తూర్బా బాలికల పాఠశాలలో శనివారము వైద్యాధికారి డాక్టర్ యాగ్నిక్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు జరిగింది. ఈ సందర్భంగా కస్తూర్బా బాలికల పాఠశాలలో ఉన్న విద్యార్థిని అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగావైద్యాధికారి,డాక్టర్ యాగ్నిక్ మాట్లాడుతూ విద్యార్థినిలు అందరికీ వైద్య పరీక్షలు



నిర్వహించి, రక్త నమూనా పరీక్షలు కూడా నిర్వహించామన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి చేతులు శుభ్రంగా కడుక్కోవాలి అన్నారు. స్కూలు పరిసర ప్రాంతమంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు విద్యార్థినిలకు సూచించారు. జ్వరం వచ్చినప్పుడు, వెంటనే డాక్టర్ చేత పరీక్షలు చేయించుకుని, డాక్టర్ ఇచ్చిన మాత్రలను వాడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ స్టాప్ భరత్, వెంకటేశ్వర్ రెడ్డి, మంత్రుల నాయక్, ఆశా వర్కర్లు, దోర్నాల-1, దోర్నాల 2, దోర్నాల 4,వైద్య సిబ్బంది, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ఘనంగా సామూహిక కార్తీక దీపోత్సవం





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రాజన్న సన్నిధి లో కార్తీక మాసం సందర్భంగా దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు తేది: 02-11-2024 శనివారం నుండి తేది: 01-12-2024 ఆదివారం వరకు సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా రాజన్న ఆలయ కళావేదిక ప్రాంగణంలో సుహాసినీ లచే సా 6:00 గంల నుండి రాత్రి 8:00 గం ల వరకు సామూహిక కార్తీక దీపోత్సవం నిర్వహించారు సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమంను మొదటగా ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో స్థానాచారి అప్పాల భిమాశంకర్ ఏఈఓ గజ్వేల్లి రమేష్ బాబు ఆలయ పర్యవేక్షకులు వరి నరసయ్య మరియు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

**రాజన్న ఆలయంలో కార్తీక ఆకాశదీపం**

కార్తీకమాసం మొదటిరోజు సందర్భంగా రాజన్న ఆలయంలో ఆలయ అర్చకుల వేదమంత్రాలమధ్య కార్తీకదీపాన్ని వెలిగించి ప్రదోషకాలంలో గండదీపంపై ఉంచారు. మనిషిలోని అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించడం కోసం ఈ దీపం వెలిగిస్తారని ఆలయ స్థానాచారి అప్పాల భిమాశంకర్ నమిలకొండ రాజేశ్వరశర్మ అన్నారు. ప్రతి దేవాలయంలో ఈ దీపాన్ని వెలిగిస్తారని కార్తీకమాసంలో దీపానికి ప్రత్యేకత ఉందని అన్నారు. ఆ దీపం అంతటా వెలుగు కనిపించింది ఈ ఆకాశదీపం గండదీపంపై ఉంచడంతో కార్తీకమాసం మొత్తం ఉంటుందని ఆలయ అర్చకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ చంద్రగిరి శరత్ పర్యవేక్షకులు వరి నరసయ్య ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో నిలిచిపోయిన బీవీ మోహన్ రెడ్డి

**టీడీపీ కార్యాలయంలో మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి జయంతి వేడుకలు**





ఎమ్మిగనూరు నీలగిరి వార్త (2 నవంబర్)

ప్రజల గుండెల్లో మాజీ మంత్రివర్యులు స్వర్గీయ బీవీ మోహన్ రెడ్డి చెరగని ముద్రగ నిలిచిపోయారని టీడీపీ నాయకులు కార్యకర్తలు పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు స్వర్గీయ మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు కార్యకర్తలు బీవీ మోహన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు తదితరులు మాట్లాడుతూ ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఎమ్మిగనూరు రూపు రేఖలే మార్చేసిన ఘనత బీవీ మోహన్ రెడ్డి దక్కుతుందన్నారు. ఆయన అడుగుజాడల్లోనే తనయుడు ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. బీవీ మోహన్ రెడ్డి ఆశ సాధన తోనే ప్రతి ఒక్కరు ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి మున్సిపల్ పై కాషాయ జండా ఎగరాలి

- **అన్ని వర్గాల ప్రజలు బీజేపీ వైపే అన్నారు**
- **కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆకుల భరత్ అధ్యక్షతన పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కామారెడ్డి మున్సిపల్ పై కాషాయ జండా ఎగరాలనీ అందుకు ప్రతి కార్యకర్త కంకణ బద్దులై పని చేయాలని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు బీజేపీ వైపై అన్నారనీ వారికి అందుబాటులో ఉండి వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రయత్నం చేయాలని అన్నారు. ఒక్క స్థానం వదలకుండా 49 వార్డుల్లో బీజేపీ విజయం సాధించే విధంగా పని చేద్దామని అన్నారు. అవినీతి రహిత కామారెడ్డి కోసం ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ లు శ్రీకాంత్ శ్రీనివాస్, నరేందర్, నాయకులు సంతోష్, వేణు, ప్రతాప్, శ్రీకాంత్ నేహాల్, రవీందర్, రాజు, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోవూరి జగన్ గుప్తా

నీలగిరి వార్త నిజాంబాద్:-



ప్రముఖ వ్యాపారవేత్త సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిజాంబాద్ నీలకం ఠేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ కొవ్వూరి జగన్ గుప్తా దీపావళి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. నిజాంబాద్ ప్రజలకు నీలకంఠేశ్వరుని కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని రేవంత్ రెడ్డి డివిజన్ ఉన్న నాయకుడని తెలియజేయడం జరిగింది.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బడుగు, బలహీన, బిసి కులాలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెద్దపీట

**ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ రావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:నవంబర్ 02:

బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెద్దపీట వేయనుందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని ద్వారకా గార్డెన్స్ లో నిర్వహించిన సమగ్ర కులగణన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు,మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల రాజేశ్,బొజ్జ పవన్,సుప్రబాత్ రావు,గంగా నరేందర్,రాజిరెడ్డి, పేరూర్ శంకర్, శ్రీనివాస్ చౌదరి,పబ్బతి ప్రభాకర్ రెడ్డి,మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్,దాయర లింగం, ఆవారి శేఖర్,శమీ, బొద్దుల రుక్మిణి క్రిష్ణ, విజయలక్ష్మి,మందుగుల గంగాధర్, బోయని అరుణ, పరుశురాం గౌడ్,తాహేర్, ఉమర్, మహేశ్ గౌడ్,వెంకట్ గౌడ్,రాంచందర్ గౌడ్,అశోక్, లక్కరు శ్రీనివాస్,శ్రీకాంత్, హపీజ్ మోల్సాబ్,దాయర రవి, గూడూరి అరవింద్ లతో పాటు వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సమగ్ర కులగణనతో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతందని ఆయన అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట రాష్ట్రకాంగ్రెస్ పార్టీ నాయకులు



మైనంపల్లి హన్మంతరావు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేయనుందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని ద్వారకా గార్డెన్స్‌లో నిర్వహించిన కులగణన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ బడుగు, బహీన వర్గాల అండగా ఉంటుందని, సోనియా గాంధీ, రాహూల్ గాంధీ బీసీ లకు ప్రాధాన్యత ఇస్తారని ఆయన అన్నారు. అదే విధంగా బీసీ లు కులాల వారీగా విడిపోవద్దని, అలా జరిగితే బీసీ ల ఎదుగుదల కుంటుపడే అవకాశం ఉంటుందని అన్నారు. బీసీ లు ఐక్యతతో ఉంటేనే బీసీ లకు అన్ని అవకాశాలు దక్కనున్నా యని ఆయన పేర్కొన్నారు. మెదక్ నియోజక వర్గంలో ఎన్నో గ్రామాల్లో సొంతగా బోర్లను వేయడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. అధికారంలో లేకున్నా కూడా గ్రామాల్లో సర్పంచ్‌లను, ఎంపీపీ లను, జడ్పిటీసీలను గెలిపించుకున్నామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రాల విభజన జరిగింది కేవలం రాజకీయ లబ్ధికోసం మాత్రమే తప్ప



అభివృద్ధి కోసం కాదు అని ఆయన అన్నారు.గత ప్రభుత్వం ఏ గ్రామంలో కూడా పూర్తి స్థాయిలో పథకాలను ఇవ్వలేదని ఆయన ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు ఆలోచన అందరికీ అందే విధంగా పద్ధతి ప్రకారం చేస్తున్నారని ఆయన అన్నారు.గత ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు ఇప్పటి వరకు అందరికీ అందలేదని, రాహూల్ గాంధీ, సోనియా గాంధీ ప్రధాన మంత్రి అయ్యే అవకాశాలు ఉన్నా కాలేదన్నారు.రేవంత్ రెడ్డి ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో వున్నారని గుర్తుచేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి పెట్టిందని ఆయన ఎద్దేవ చేశారు.పార్టీ నీ బీసీ లు కాపాడండి అప్పుడు బీసీలకు కాంగ్రెస్ పార్టీ కాపాడుకుని అవకాశాలు ఇస్తుందని సూచించారు. బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టేంత వరకు ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన మండిపడ్డారు.

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ రామ కృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలు





జహీరాబాద్ నీలగిరి వార్త 02:
జహీరాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ రామ కృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలు మాచునూర్ ఫార్మ్ హౌస్ లో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే మాణిక్ రావు, టి జి ఐ డి సి మాజీ ఛైర్మెన్ తన్వీర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రామ కృష్ణ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే, టి జి ఐ డి సి మాజీ ఛైర్మెన్ లు కేక్ కట్ చేసి తినిపించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, అశోక్ షేరి, సురేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యార్థి మృతి

జహీరాబాద్ నీలగిరి వార్త 02:



జహీరాబాద్ పట్టణము లోని సెవెంత్ డే అడ్వాంటిస్ట్ పాఠశాల వసతి గృహంలో విద్యార్థి మృతి చెందాడు. పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న సాత్విక్ (12) ఉదయం విద్యార్థిపై ఇనుప మంచం పడడంతో తీవ్ర రక్తపు గాయాలయ్యాయి. హుటాహుటిన సిబ్బంది జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేస్తుండగానే విద్యార్థి మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. మృతి చెందిన విద్యార్థి స్వస్థలం కర్ణాటకలోని కలబురిగి జిల్లా కుంచారం తాలూకా శివరాంపూర్ గ్రామం. ఉదయం పూట విద్యార్థులు వసతి గృహంలో ముగ్గురు పడుకునే మూడంతస్తుల మంచం మరో మంచం మధ్య బట్టలు ఆరేస్తున్నందుకు కట్టిన తాడుతో ఆడుకుంటుండగా సాత్విక్ పైన కూర్చొని కింద పడిపోయాడు. వెను వెంటనే మంచం సాత్విక్ తలపై బలంగా పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాలుడు మృతి ఘటన తెలుసుకుని ఆసుపత్రికి చేరుకున్న తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. వసతి గృహంలో విద్యార్థి మృతికి కారణమైన ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ విద్యార్థి నాయకులు ఆందోళనకు దిగారు. పాఠశాల గేటు దూకి లోపలికి వెళ్లేందుకు ఎత్తించడంతో పోలీసులు విద్యార్థి నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. మృతుడి తండ్రి పిర్యాదు మేరకు కేస్ నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునమాని పట్టణ ఎస్ కాశీనాథ్ తెలిపారు.

## ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల సర్వేలో సగరులు స్పష్టమైన వివరాలను అందజేయాలి

**గ్రామ కమిటీలను అప్రమత్తం చేస్తూ జిల్లా కమిటీ పర్యటన**

జహీరాబాద్ నీలగిరి వార్త 02:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల సర్వేలో సమగ్రమైన సమాచారం ఇవ్వాలని అప్రమత్తం చేస్తూ సంగారెడ్డి జిల్లా సగర సంఘం జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తుంది. సంగారెడ్డి జిల్లా సగర సంఘం అధ్యక్షులు రేఖబు మురళీకృష్ణ సగర ఆధ్వర్యంలో జిల్లా కమిటీ మండలాల వారిగా సగర సంఘం నాయకులను అప్రమత్తం చేసి ఆయా గ్రామాలలో సగరులకు అవగాహన కల్పించేందుకు ప్రయత్నం కొనసాగిస్తున్నారు. శనివారం సదాశివపేట, జహీరాబాద్, మల్కాపూర్ తదితర ప్రాంతాలలో జిల్లా కమిటీ పర్యటించి ఆయా మండల గ్రామ కమిటీలను అప్రమత్తం చేస్తుంది. ప్రభుత్వ అధికారులు సమగ్ర కుల సర్వే కోసం వచ్చిన సందర్భంలో ప్రతి సగరుడు సగర ఉప్పర అని తెలియజేయడంతో పాటు అన్ని వివరాలు సంక్షిప్తంగా అందజేయాలని గ్రామ కమిటీలను అప్రమత్తం చేయడానికి ఈ పర్యటనను కొనసాగిస్తున్నామని జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ సగర స్పష్టం చేశారు. ఈ జిల్లా పర్యటనలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల వెంకటయ్య సగర, జిల్లా కోశాధికారి అభి శెట్టి చిన్న ఆంజనేయులు సగర, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ సగర, తుక్కన్న సగర, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మల్లేశం సగర, సంయుక్త కార్యదర్శి కొవ్వూరు శ్రీనివాసగర, జిల్లా సంయుక్త కార్యదర్శి మహంకాళి నాగరాజు సగర, గోనే ప్రవీణ్ సగర, అభి శెట్టి పెద్ద ఆంజనేయులు సగర, రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షులు రాజు సగర, జిల్లా యువజన సంఘం ప్రధాన కార్యదర్శి జనార్దన్ సగర, జిల్లా మాజీ యువజన సంఘం అధ్యక్షులు శంకర్ సగర, జహీరాబాద్ యువజన సంఘం అధ్యక్షులు వెంకట్ సగర తదితరులు ఉన్నారు.





## రైతులతో కలిసి ధర్నాలు రాస్తారోకోలు

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం.పద్మ దేవేందర్ రెడ్డి**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి: నవంబర్ 02:
కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లి కొబ్బరికాయలు కొట్టి వెళ్లిపోవడమే లక్షమా త్వరితగతిన అకాల వర్షాల నుంచి రైతులను ఆదుకుని ధాన్యాన్ని తూకం వేసి రైతుల ను ఆదుకోవాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నుండి కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తూకం చేయకపోతే బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల తరఫున అన్నదాతల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని చెప్పి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులను నిండా ముంచింద న్నారు.రైతు భరోసా ఇవ్వకుం డా రైతులను నట్టేట ముంచిం దన్నారు.కాంగ్రెస్ పార్టీని నమ్మి రైతులు ఓట్లేస్తే ఆరు కాలం రైతులు కష్టపడి పండించిన పంటను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయకుండా రైతులకు చుక్కలు చూపిస్తు న్నారని ఆరోపించారు.గత బిఆర్ ఎస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెనువెంటనే కొనుగోలు కేంద్రాల ప్రారంభించి త్వరితగతిన ధాన్యం తూకం వేసి 72 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ చేశామని



గుర్తు చేశారు.సన్న రకానికి రూ.500 బోనస్ ఇవ్వడం దేవుడెరుగు,అసలు ధాన్యమే కొనడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తార్పాలిన్స్ కవర్లు ఇవ్వక పోవడం ద్వారా ధాన్యం అకాల వర్షాలకు తడచి ముద్దయి మొలకలు వస్తున్నాయి. దీనివలన రైతులు క్వింటాళ్ల కొద్దీ ధాన్యం నష్టపోతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేసి గిట్టుబాటు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి వడ్ల తూకంలు మొదలు పెట్టాలని తెలియదా?



**మెదక్ జిల్లా బిజెపి కిసాన్ మోర్చా హెచ్చరిక**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:నవంబర్ 02:

మెదక్ జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శనివారం రోజు మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ కి వరి కొనుగోలు సెంటర్లు త్వరితగతిన ఏర్పాటు చేయాలని అదేవిధంగా తడిసిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని మెదక్ జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్‌కి మెమోరాండం ఇచ్చారు.భారత ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోని రైతులు యొక్క ఆదాయాన్ని రెట్టింపు చేయాలని మద్దతు ధర ప్రతి సంవత్సరం పెంచడం జరిగింది.కొనుగోలు సెంటర్లకు సంబంధించి పూర్తి డబ్బును అదే విధంగా దానికి సంబంధించిన వసతులు కేంద్ర ప్రభుత్వం సమకూర్చుకున్నప్ప టికీ,రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఇంతవరకు ఏ ఒక్క సెంటర్లో కూడా ఒక్క కిలో వడ్ల గింజలు కూడా కొనుగోలు చేయలేదని బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.రైస్ మిల్లర్‌తోని రాష్ట్ర ప్రభుత్వం కుమ్మక్కై ఇంతవరకు ఏ ఒక్క కొనుగోలు సెంటర్లు నామమాత్రంగా కొబ్బరి కాయలకే పరిమిత మైందని ఇంతవరకు ఒక్క గింజ కూడా ధాన్యం కొనుగోలు చేయలేదని భారతీయ జనతా కిసాన్



మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారా యణ ఆరోపించడం జరిగింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎల్ ఎన్ రెడ్డి,ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు గడ్డం కాశినాథ్, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్, మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్,ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్,బీజేవైఎం నిజాంపేట మండల ప్రధాన కార్యదర్శి అభిషేక్ రెడ్డి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు, బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది.

## మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ పీఫ్, ఈఎస్ఐ వెంటనే జమచేయాలి

**పీఫ్ విత్ డ్రాల్ సమస్యను పరిష్కరించాలి**
**సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ ముందు 2వ రోజు ధర్నా**
**ఆషా వర్కర్స్ యూనియన్ మద్దతు**

జహీరాబాద్ నీలగిరి వార్త 02:
జహీరాబాద్ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ పిఎఫ్, ఈఎస్ఐ డబ్బులను వెంటనే జమచేయాలని, పీఎఫ్ విత్ డ్రా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం మున్సిపల్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో 2వ రోజు ధర్నా నిర్వహింకారు. ఈసందర్భంగా ఆషా యూనియన్ (సీఐటీ యూ) నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ సందర్భంగా అషా యూనియన్ జహీరాబాద్ ఏరియా ఉపా ధ్యక్షులు నందమ్మా, కార్యదర్శి శశిరేఖ మాట్లాడుతూ గత అనేక సందర్బాల్లో పి.ఎఫ్ విత్ డ్రా సమస్యపై ఆందోళన నిర్వహించిన పరిష్కరించకుండా, డబ్బుల్ని జమ చేయకుండా నిర్లక్షంగా వ్యవహరించడం సరింది కాదని, తక్షణమే పెండింగ్లో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఈ ఆందోళన కొనసాగుతుందని అన్నారు. తక్షణమే అధికా రులు స్పందించి సమస్యను పరిష్కారం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఆందోళనకు ఆషా యూనియన్ మద్దతు ఉంటుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్,మున్సిపల్‌యూనియన్ (సీఐటీ యూ) నాయకులు కమయ్య, యశోద, మోహన్, చంటి, కాంతమ్మ, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## పేదవాడికి ఎల్ ఓ సి ఓ వరం



జహీరాబాద్ నీలగిరి వార్త 02:
జహీరాబాద్ మండలం తూంకుంట గ్రామానికి చెందిన జీవన్ అనే వ్యక్తి అనారోగ్య సమస్య రావడంతో ఆసుపత్రిలో చేరారు. చికిత్స నిమిత్తం (యాభై వేల రూపాయలు) ఖర్చు వస్తుంది అని వైద్యులు తెలుపడంతో బాధితుడికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డిని సంప్రదించగా తక్షణమే వారు స్పందించి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో బాధితుడు జీవన్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద యాభై వేల రూపాయల ఎల్ ఓ సి ని జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు సిద్దం.ఉజ్వల్ రెడ్డి చేతుల మీదుగా బాధితుడు జీవన్ కీ అందించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, తుంకుంట గ్రామ మాజీ సర్పంచ్ రాజు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల తదితరులు పాల్గొన్నారు.

## డైట్ కాస్మెటిక్ చార్జీలు పెంచడం చారిత్రాత్మకం

**విద్యకు అధిక ప్రాధాన్యత**
**ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసిన గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్**




దేవరకొండ నీలగిరి వార్త
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గురుకుల విద్యార్థినిలకు డైట్ కాస్మెటిక్ చార్జీలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినందుకు గిరిజన మహిళా డిగ్రీ కళాశాల దేవరకొండ. ఇంచార్జ్ ప్రిన్సిపల్ జిపి. జ్ఞానేశ్వరి వైస్ ప్రిన్సిపల్ డి. స్వాతి మరియు అధ్యాపక బృందం మరియు విద్యార్థినిలు సంతోషంతో తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని గుర్తుచేస్తూ హర్ష భావం వ్యక్తం చేశారు.

## ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ అధ్యక్షులకు ఘన సన్మానం

దేవరకొండ నీలగిరి వార్త
ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీరామ్‌కి ఘనంగా సత్కారం అభినందనలు.స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ ఆఫీస్ నందు ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్‌కి అధ్యక్షులుగా ఎన్నుకోబడిన ఆర్ శ్రీరాం ని కామ్రేడ్స్ ఘనంగా సత్కరించుకోవడం జరిగినది ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల సాధనకై అవిశ్రాంతంగా కృషి చేస్తానని తెలిపారు. అహర్నిశలు కామ్రేడ్స్ సంక్షేమం కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని, బ్యాంకు ఉద్యోగుల సమస్యల పైన పోరాడుతానని ఈ సందర్భంగా వారు అన్నారు. అనంతరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ అధ్యక్షులు శ్రీధర్ , నల్గొండ ఏవో మాడ్యూల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.వి.టి శాలువాలతో సత్కరించి బొకేలు అందజేసినారు.



# నేడు విద్యుత్ దినోత్సవం

**దేవరకొండ సబ్ డివిజన్లో సమావేశం తప్పక హాజరు కావాలి**

**దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించుకోవాలి**

దేవరకొండ నీలగిరి వార్త

ప్రతి సంవత్సరం నవంబర్ 3 న తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది జరుగుతుందని దేవరకొండ విద్యుత్ ఏఈ రాజేష్ తెలిపారు. దీనికి వినియోగదారులందరూ మన సబ్ డివిజన్ దేవరకొండ లో ఉదయం 10:30 నుంచి ఒంటిగంట వరకు సమావేశం జరప తలపెట్టినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ సమావేశం విచ్చేసి తమ దీర్ఘకాల సమస్యలు గానీ, ఏదైనా పరిష్కరించలేని కంప్లైంట్స్ ఉంటే రేపు మీటింగ్ హాజరై తెలియపరచుకోవాల్సిందిగా కోరుచున్నాను. అదేవిధంగా ఈ మీటింగ్లో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ మోటార్ పంపుసెట్లకు కెపాసిటర్స్ పని విధానంను వివరించడం జరుగుతుంది.

# గిరిజన మహిళపై అత్యాచారయత్నం చేసిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడి బహిష్కరణ

నీలగిరి వార్త /అక్టోబర్ 2 నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్



వేములపల్లి మండలం లక్ష్మీదేవి గూడెం గ్రామంలో ఇటీవల కాలంలో గిరిజన మహిళపై అత్యాచారయత్నానికి పాల్పడిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గంట కృష్ణయ్య యాదవ్ అనే వ్యక్తిని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు తెలియజేశారు ఈ సం దర్భంగా ఆయన మా ట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఇటువంటి చర్యలకు ఎవరు పాల్పడినా కానీ సహించబోమని ఎంతటి వారైనా తప్పు చేస్తే తక్షణం శాశ్వతంగా పార్టీ నుండి బహిష్కరి స్తామని ఆయన విలేకరుల సమావేశంలో అన్నారు.

# శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రారంభమైన కార్తీకమాసం పూజలు

**ఆకాశదీపం సందర్శన**

**పెద్దఎత్తున హాజరైన భక్తులు**



దేవరకొండ నీలగిరి వార్త

శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేశ్వర స్వామి దేవస్థానం దేవరకొండ దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని శనివారం దేవాలయంలో ఉదయం స్వామివారికి అర్చనలు అభిషేకాలు ఆలయ ప్రధాన అర్చకులచే మంత్రోచ్చరణ మధ్య భక్తుల గోత్రనామాలతో అర్చనలు నిర్వహించారు సాయంకాలం భక్తుల సందర్శన భజనలు కీర్తనల మధ్యన ఆకాశదీప కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించినట్లు దేవాలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలరోజుల పాటు దేవాలయంలో భక్తుల గోత్రనామాలతో అర్చనలు నిర్వహిస్తామని సాయంకాల వేళ స్వామివారి ధ్వజస్తంభం వద్ద ఆకాశదీప కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు దేవాలయం కమిటీ మరియు భక్తులు పాల్గొనడం జరిగింది .ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్ ,ప్రధాన కార్యదర్శి మస్న మణిదీప్ కోశాధికారి చేరిపల్లి ఎల్లయ్య ఉపాధ్యక్షులు మస్నా యాదగిరి ,మాకం చంద్రమౌళి , ఏషాల శ్రీదేవి పాండురయ్య , వనం వనం సుజాత, చేరుపల్లి జయలక్ష్మి, వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ కండువా కప్పుకున్న డాక్టర్ జవ్వాజి విజయ్ కుమార్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:నవంబర్ 02:

ఉన్నత విద్యావేత్త,తెలంగాణ ఉద్యమకారుడు,సామాజిక కార్యకర్త,ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కి దగ్గరి అనుచరు డు జవ్వాజి విజయ్ కుమార్,శనివారం ద్వారకా గార్డెన్ లో జరిగిన కులగణన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ కోదండరాం తో పాటు అనేక పర్యటనలు చేస్తూ అనేక జిల్లాల్లో ఉద్యమాల్లో పాల్గొని నపై కేసులు కూడా మోస్తున్న అని అన్నారు.తెలంగాణ విద్యావంతుల వేదిక మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి.భారత దేశంలో అనేక విశ్వవిద్యాల యాల్లో జాతీయస్థాయి సదస్సులో ప్రసంగించిన అని తెలిపారు. విద్యావేత్త,చరిత్ర అధ్యాప కునిగా అంతర్జాతీయ సదస్సు హైదరాబాద్ లో జరిగితే దాంట్లో కూడా ఉత్తమ అవార్డు అందుకున్న అని గుర్తు చేశారు.తెలంగాణ ఉద్యమం లో అమరులైన అమరులకు అంకితంగా 24 గంటలు నాన్ స్టాప్ టీచింగ్ చేసి 16 వరల్డ్ రికార్డ్స్ సాధించిన అని అన్నారు. దానిని గుర్తించిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 2 తేదీన ఆవిర్భావ వేడుకలకు రావాలని మెదక్ కలెక్టరేట్ నుంచి నాకు ఆహ్వానం కూడా పంపించడం జరిగింది అని అన్నారు. నా గ్రామం లోని గ్రామ పెద్దలు, యువత కోరిక మేరకు రాజకీయాల్లోకి రావాలని కోరితే తన డిగ్రీ కళాశాల అధ్యాపక పదవికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వస్తున్నాను అని గుర్తు చేశారు. సుమారు ఆరు నెలల కాలం నుండి గ్రామంలో పలు సంక్షేమ కార్యక్రమాల్లో తన వంతు సహాయం అందిస్తూ అందరిలో ఒకడిగా కలిసిపోయి ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధి కోసం ప్రయత్నం చేస్తున్న అని తెలిపారు.అవినీతిని ఏక్కడ కూడా తావివ్వకుండా నిజాయితీగా ధైర్యంగా ప్రజలకు మద్దతుగా నేను వస్తానని అన్నారు.నా నాయకత్వానికి నిదర్శనమే వరంగల్ కాకతీయ యూనివ ర్సిటీ 2010-2012 అధ్యక్షుని గా బాధ్యతలు చేపట్టాడు. ఇప్పటివరకు మెదక్ జిల్లా నుంచి ఎవరు కూడా కాకతీయ యూనివర్సి టీ అధ్యక్షునిగా ఎన్నుకోబడలేదు.గుర్తు చేశారు.రెండు సంవత్సరాలు యూనివర్సి టీలో అనేక ఉద్యమాలు చేస్తూ అరెస్టులైన ఎన్ని కేసులు పెట్టిన భయపడలేదన్నారు.మా ఫరీద్ పూర్ గ్రామస్తులు మోడబోయన శ్రీనివాస్,గట్టు రాములు, దేవ సహాయం, చింతల రాములుతోపాటు అనేక మంది కాంగ్రెస్ లో చేరారు.

# ప్రపంచం ఎర్రజెండా వైపు చూస్తుంది

**బిజెపి పాలనలో అఘోరాలు కార్పొరేట్ శక్తులు**

**ప్రజలను పీక్కు తింటున్నారు**

**8వ మండల మహాసభలో కామ్రేడ్ రంగన్న**

నీలగిరి వార్త / నవంబర్ 2 నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్

కమ్యూనిస్టు అనుసరిస్తున్న సిద్ధాంతాలతో విధానాలతో ప్రపంచం మొత్తం ఎర్రజెండా వైపే చూస్తుందని బిజెపి పాలనలు గోరీలు అగోరాలు శవాలను పీక్క తింటుంటే కార్పొరేట్ శక్తులు ప్రజల రక్తాన్ని తాగుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు శనివారం మండల కేంద్రంలో 8వ మండల మహాసభ నిర్వహించారు. సభ ప్రారంభంలో అమరులైన కమ్యూనిస్టు కార్యకర్తలు నాయకులకు సంతాపం తెలియజేస్తూ జోహార్లు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఇటీవల కొంతమంది కమ్యూనిస్టులను చులకన చేస్తున్నారని భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం ఎర్రజెండాతోనే తిరుగుబాటు జరిగిందని గుర్తుంచుకోవాలన్నారు. ప్రపంచం ఎర్రజెండా విధానాలను అనుసరిస్తానికి సుముఖంగా ఉందన్నారు. శ్రీలంకలో కమ్యూనిస్టు రాజ్యం రావడానికి ఇదే నిదర్శనం అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం10 సంవత్సరాల ఆరు నెలల కావస్తున్న దేశ అభివృద్ధి జరగలేదన్నారు. ప్రాంతీయ పార్టీల సహకారంతో అధికారంలోకి వచ్చింది కానీ నైతికంగా ఓడిందన్నారు. ఒక చాయ్ వాళ పేద వారి సంక్షేమం కోసం పాటుపడకుండా అదాని అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను బంగారు పల్లెల్లో పెట్టి అప్పగించిందన్నారు. ప్రజా సంక్షేమం మరిచి ఒకే పాలన ఒకే భాష ఒకే పన్ను అంటూ అవసరం లేని విషయాలపై దృష్టి సారిస్తున్నారన్నారు. విజ్ఞానం పెరుగుతున్న సమయంలో మూడ విశ్వాసాలపై ప్రజల దృష్టిని మరల్చే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజల మధ్య అసమానతలు సృష్టిస్తూ ప్రాంతీయ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారన్నారు. రాబోయే కాలంలో ఇలాంటి శక్తులను ఎదురుకోవడం కోసం సమరశీల పోరాటాలు సాగించాలని అది కమ్యూనిస్టులతోనే సాధ్యమవుతుందన్నారు. దేశంలో పార్టీలు వేరైనా వారి విధానాలు ప్రజ వ్యతిరేక విధానాలేనని వాటికి ప్రత్యామ్నాయం సిపిఎం పార్టీ అన్నారు. అందరికీ విద్య, వైద్యం, కూడు, గూడు, గుడ్డ కావాలని కోరుకునేది సిపిఎం పార్టీ అన్నారు. దేశం రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయేలా పాలన సాగుతుందని ఒక కోటి 85 లక్షల కోట్లు దేశం అప్పు చేయగా ఎనిమిది లక్షల కోట్లు రాష్ట్రం అప్పు చేసిందన్నారు. దీంతో దేశంలో ప్రతి ఒక్కరిపై మూడున్నర లక్షల అప్పు పడనుందన్నారు. పాలకులు ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తే తిరుగుబాటు తప్పదని అది ఎర్రజెండా ద్వారానే కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది మాసాలవుతున్న సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. పాలన మీద మంత్రులకు పట్టులేదని ప్రజల్లో అసంతృప్తి పెరిగిందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తే గత పాలకులకు పట్టిన గతే పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పద్ధతి మార్చుకోకపోతే ప్రశ్నిస్తామని ఉద్యమిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలోని బిజెపి బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రయోజనం మరచి రాజకీయ ప్రయోజనం కోసం వెంపర్లాడుతున్నారన్నారు. సిపిఎం పార్టీ పేదవాళ్ల అసంఘటితకార్మికుల రైతుల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. సీట్లు ఓట్లు ముఖ్యం కాదని ప్రజా సంక్షేమ ముఖ్యమన్నారు. అసమానతలు లేకుండా ఐక్యంగా పోరాటం సాగించాలన్నారు. సీతారాం ఏచూరి దేశంలోనే గొప్ప మేధావి అని అతని మరణం పార్టీకి తీరనిలోటని అన్నారు. అమరవీరుల ఆశయాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వేములపల్లి మండలంలో తోపు చర్ల పిర్కా కమ్యూనిస్టులకు కంచుకోట అన్నారు. స్వార్థ ప్రయోజనాలు స్వార్థ రాజకీయాల వల్ల కొంత



బలహీన పడిందని దీనికి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. కమ్యూనిస్టు పార్టీ త్యాగాల తొ ఏర్పడిందన్నారు. కొత్త తరం నాయకులు తయారవ్వాలని రెట్టింపు ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి పాటుపడాలన్నారు. గతంలో పార్టీని వీడిన వారు సైతం ఎర్రజెండా వైపు రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. దేశానికి నిజమైన సైనికులు కమ్యూనిస్టులు అన్నారు. కమ్యూనిస్టులు బలహీనపడితే సమాజానికి నష్టమన్నారు. గ్రామాల్లో కార్యకర్తలు కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలన్నారు. ప్రతి శాఖ పనితీరును సమీక్షించుకొని బలోపేతం చేయాలన్నారు. రాబోయే కాలం కమ్యూనిస్టుల దేనన్నారు. అనంతరం మండల పార్టీ కార్యదర్శి పాదూ రి శశిధర్ రెడ్డి మండల నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, గౌతమ్ రెడ్డి, పాదూరి గోవర్ధన, రొండి శ్రీనివాస్,చిన్న సైదులు, మంగారెడ్డి, ఎస్కే ఆయుబ్, పరశురాములు ,సీతారాములు ,చైతన్య, సత్తిరెడ్డి ,ప్రణీత్ రెడ్డి, ధర్మయ్య, సంపత్ ,సైదులు, భిక్షం, ఇందిరమ్మ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చేనేత ఐక్యవేదికలో దేవరకొండ మహిళలు

**రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్‌కు**


**కృతజ్ఞతలు తెలియజేసిన మహిళలు**

**మహిళా అధ్యక్షురాలు గుజ్జ తారకు కృతజ్ఞతలు**

**తెలంగాణ చేనేత ఐక్యవేదిక కార్యవర్గం లోకి**

**దేవరకొండ మహిళలు**





దేవరకొండ నీలగిరి వార్త







తెలంగాణ చేనేత ఐక్యవేదిక లో తమకు స్థానం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ రాష్ట్ర అధ్యక్షురాలు గుజ్జా తారకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు దేవరకొండ పట్టణానికి చెందిన తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పున్న శైలజ పేర్కొన్నారు.తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గంలోకి దేవరకొండ పట్టణానికి చెందిన పున్న శైలజ ఉపాధ్యక్షురాలుగా వనం సుజాత కార్యదర్శిగా వనం పుష్పలత సిరందాసు శివ పార్వతి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గాలను అవకాశం కల్పించినందుకు అంతే నమ్మకంతో తెలంగాణ చేనేత ఐక్య వేదిక బలోపేతం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. మహిళలకు స్థానం కల్పించడం శుభపరిణామని వారు తెలిపారు. మహిళలకు రాజకీయ రంగాలలో అధిక ప్రాధాన్యత ఇస్తున్న తెలంగాణ చేనేత ఐక్యవేదిక మరొకసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసిన వారిలో పున్న శైలజ ,వనం పుష్పలత ,వనం సుజాత, తిరందాసు శివపార్వతి, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలి

**- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు**

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ, ఎఐసిసి నాయకులు రాహుల్ గాంధీ, ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల ప్రకారం సూర్యాపేట జిల్లా లో నవంబర్ 6 వ తేది నుండి నిర్వహించే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సర్వేను విజయవంతం చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు శనివారం సాయంత్రం డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే , డిసిసి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల, బడుగుల సంక్షేమం కోసం, రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అనేక విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చిందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ, తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లో సమగ్ర కుల గణన చేస్తామని హామి ఇచ్చారని, కామారెడ్డి లో



బిసి డిక్లరేషన్, వరంగల్ సభలో ఇచ్చిన హామి రైతు డిక్లరేషన్ కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి వుందని ఆయన అన్నారు. సమగ్ర కుల గణన సర్వేలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని గ్రామంలో ఇంటింటికి వెళ్లి సర్వే చేయడానికి వచ్చిన ఎన్యుమరేటర్ లకు సహకరించాలని అన్నారు.

ప్రతి ఒక్కరూ తమ కులం నమోదు చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సర్వే చాలా ముఖ్యమైనదని, సిఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, పార్టీ సూర్యాపేట పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, పిసిసి డెలిగేట్ లక్ష్మారెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు అనురాధ ప్రగడ కిషన్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల జిల్లా నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ చేనేత ఐక్యవేదిక మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా వనం సుజాత నియామకం

**రాష్ట్ర అధ్యక్షుడికి రాపోలు వీర మోహన్ రాష్ట్ర**

**అధ్యక్షురాలు గుజ్జ తారకు**

**కృతజ్ఞతలు తెలియజేసిన వనం సుజాత**

**తెలంగాణ చేనేత ఐక్యవేదిక మహిళా విభాగం**

**అభివృద్ధికి కృషి చేస్తా : వనం సుజాత**

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన వనం సుజాత తెలంగాణ చేనేత ఐక్యవేదిక మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియామకం చేసిన తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్య క్షులు రాపోలు వీరమోహన్ తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షురాలు గుజ్జ తార కు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు తెలంగాణ చేనేత ఐక్యవేదిక మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి వనం సుజాత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా నియామకం చేయడం పట్ల తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ తెలంగాణ చేనేత



ఐక్యవేదిక మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు గుజ్జ తార కు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో చేనేత ఐక్యవేదిక మహిళా విభాగం బలోపేతం కోసం పద్మశాలి మహిళలను ఐక్యం చేస్తూ బలోపేతం చేస్తానని తెలిపారు. రాష్ట్ర కార్య దర్శిగా ఎన్నికైన వనం సుజాతకు శ్రీ భక్త మార్కం డేయ స్వామి దేవాలయం గౌరవ అధ్యక్షులు సిరిపోతు శ్రీరాములు, అధ్యక్షులు వనం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి మసన మణిదీప్, కోశాధికారి చేరుపల్లి యల్లయ్య ,పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి ముసిని అంజన్, పద్మశాలి సంఘం అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పగిడిమర్రి రఘురాములు, కోశాధికారి పులిజాల శ్రీనివాసులు, కృతజ్ఞతలు తెలియజేశారు.

# కాస్మెటిక్ డైట్ చార్జీలు పెంచడం పట్ల కృతజ్ఞతలు

**దేవరకొండ గిరిజన గురుకుల బాలికల పాఠశాల**

**కళాశాలలో ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు**

**ఆర్ సి ఓ బలరాం నాయక్**







దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాస్మెటిక్స్ మరియు డైట్ చార్జీలు 40% పెంచడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు గిరిజన గురుకులాల ఆర్సిఓ బలరాం నాయక్ తెలిపారు. శనివారం ఆయన దేవరకొండ పట్టణంలోని కాలేజీ ఆఫ్ ఎక్సలెంట్ గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కృతజ్ఞత సభను ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కళాశాలలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం ఉపాధ్యాయ బృందం ప్లే కార్డ్స్ చేత భూమి కృతజ్ఞత అభివందనాలు తెలియజేశారు.

# రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ అండర్ టేకింగ్ అందజేసి ధాన్యం దిగుమతి ప్రారంభించాలి



నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:నవంబర్ 02:

మెదక్ జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్ల ఓనర్స్ బ్యాంక్ గ్యారంటీ అండర్ టేకింగ్ అందజేసి వీలైనంత తొందరగా ధాన్యం దిగుమతి ప్రారంభించా లని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ మిల్లర్లకు సూచించారు.శనివారం రోజు కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలో రైస్ మిల్లర్స్ తో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైసు మిల్లర్లతో జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు దిగుమతి పై తగు సూచనలు సలహాలు జారీ చేశారు.జిల్లాలో ధాన్యం కోతలు ప్రారంభం అయ్యి, కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చిన దృష్ట్యా జిల్లాలోని మిల్లర్లూ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం మిల్లర్లూ ప్రభుత్వానికి సహకరించి బ్యాంక్ గ్యారంటీ మరియు అండర్ టేకింగ్ అందజేయాలని సూచించారు. జిల్లాలో రైతుల ధాన్యం వచ్చి ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నదని, ఆకల వర్షాలు కూడా రైతులపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున జిల్లాలోని మిల్లర్లు త్వరితగతిన బ్యాంక్ గ్యారంటీ అండర్ టేకింగ్ అందజేసి వీలైనంత తొందరగా ధాన్యం దిగుమతి ప్రారంభించా లని తెలియజేశారు.ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ నాగేశ్,జిల్లా మేనేజర్ హరి కృష్ణ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సురేశ్ రెడ్డి మిల్లర్లు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే కోసం అవసరమైన ఎన్యుమరేటర్‌లను నియమించుకోవాలి


### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
శనివారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 6 నుండి ప్రారంభం కానున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే లో భాగంగా అవసరమైన ఎన్యుమరేటర్ లుగా ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయులను నియమించుకోవచ్చని తెలిపారు. ఎన్యుమరేటర్ లకు అపాయింట్మెంట్ ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని సూచించారు. ఎన్యుమరేటర్ లకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రొజెక్టర్ ఏర్పాటుచేసి నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఓ రాజారాం, జడ్పీ సిఈఓ చందర్, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి:**
వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం పక్కాగా వేయాలని, ధాన్యంలో చెత్త లేకుండా ప్యాడీ క్లీన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రోజున రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం ను శుభ్ర పరచాలని(ప్యాడీ క్లీన్) మానిటరింగ్ అధికారిని ఆదేశించారు. అలాగే 40 కిలోల 600 గ్రాముల ధాన్యం బస్తాలో నింపి పక్కాగా తూకం వేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. వర్షాల వలన ధాన్యం తడిసి పోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రాంమోహన్, మానిటరింగ్ అధికారి యు. సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు న్యాయం జరగాలి

### ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
బీసీలకు తగిన న్యాయం జరగాలని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించిన కులగణన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈనెల 6 నుంచి జరగబోయే కులగణన కార్యక్రమంలో కార్యకర్తలు కూడా పాల్గొనాలన్నారు. సర్వేకు వచ్చే అధికారులకు కార్యకర్తలు సహకరించాలని పేర్కొన్నారు. దేశంలో కులగణన చేపట్టే మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు.

# వడ్ల కొనుగోలు ప్రక్రియ వెంటనే ప్రారంభిస్తాము

### కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
రైతులకు ఇబ్బంది లేకుండా వడ్ల కొనుగోలు జరుగుతుంది. నిన్న రెండు చోట్ల ప్రారంభించడం జరిగింది. అకాల వర్షాల వల్ల రైతులకు ఇబ్బందుల గురించి కలెక్టర్ తో చర్చించడం జరిగింది. సోమవారం నుండి కొనుగోలు ప్రక్రియ వేగవంతం అవుతుంది. లారీలు, కూలీ సమస్యల విషయమై ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగింది. రైతులు, అధికారులు సమన్వయం చేసుకొని ముందుకి పోవాలి. ప్రతి వారం వడ్ల కొనుగోలు విషయంలో సమీక్షా సమావేశం ఉంటుంది.కామారెడ్డి నియోజక వర్గ పర్యటనలో భాగంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించడము జరిగింది. ఈ సందర్భంగాకామారెడ్డి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ వడ్ల కొనుగోలు ప్రక్రియ వెంటనే ప్రారంభిస్తామని అన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా వడ్ల కొనుగోలు జరుగుతుందనీ కొన్ని కారణాల వల్ల కొనుగోలు ప్రక్రియ ఆలస్యం అయ్యిందనీ కానీ నిన్న రెండు చోట్ల ప్రారంభించడం జరిగిందనీ అన్నారు. అకాల వర్షాల వల్ల రైతులకు ఇబ్బందుల గురించి కలెక్టర్ గారితో చర్చించడం జరిగిందనీ అన్నారు.సోమవారం నుండి కొనుగోలు ప్రక్రియ వేగవంతంఅవుతుందనీఅన్నారు. లారీలు, కూలీ సమస్యల విషయమై ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందనీ అన్నారు. రైతులు, అధికారులు సమన్వయం చేసుకొని ముందుకి పోవాలనీ అన్నారు. ప్రతి వారం వడ్ల కొనుగోలు విషయంలో సమీక్షా సమావేశం ఉంటుందనీ రైతులకుఅండగాతానుఉంటాననిమాట ఇచ్చారు.

# మద్నూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి. గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి. మద్నూర్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు బేష్. వార్షిక తనిఖీల్లో భాగంగా మద్నూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ ఐపిఎస్.ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ సూచించారు. శనివారం వార్షిక తనిఖీ లో భాగంగా మద్నూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చని అన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయని అసాంఘిక కార్యకలాపాలు ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ మరియు బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉన్నప్పటికీ 10 నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5%o% అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. రిసెప్షనిస్టుగా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్‌లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణ తో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో బిచ్కుంద సి.ఐ. నరేష్ , ఎస్సైలు కొండ విజయ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించనున్న కులగణన

### ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
తెలంగాణలో ఈ నెల 6 నుంచి చేపట్టబోయే కులగణన చరిత్ర సృష్టించబోతుందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కులగణన అవగాహన కార్యక్రమంలో షబ్బీర్ అలీ మాట్లాడారు. ఏళ్లుగా బీసీలు తమ సమస్యలను విన్నవించినా ఏ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. తెలంగాణను మోడల్ గా తీసుకుని జనవరి నుంచి కేంద్రం సెన్సెస్ ను చేపట్టాలన్నారు. కేసీఆర్ హయాంలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఎక్కడ ఉన్నాయో తెలియదన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కులగణన ఆధారంగానే జరుగుతాయని ప్రభుత్వం హైకోర్టుకు తెలిపిందని గుర్తు చేశారు. ఈ నెల 6 నుంచి చేపట్టే కులగణన సర్వేను రాహుల్ గాంధీ ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మన్ కాసుల బాలరాజు, డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ మున్సిపల్ ఛైర్మన్లు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు మరియు ఈ కార్యక్రమంలోనే కామారెడ్డి లోని కళాభారతి కేంద్రంలో జరుగుతున్న కార్యక్రమానికి వచ్చిన పెద్దలు మాజీ మంత్రి బాన్సువాడ ప్రస్తుత ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ని సాదరంగా ఆహ్వానించిన కామారెడ్డి కాంగ్రెస్ నాయకులు మాచారెడ్డి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ మినుకూరి బ్రహ్మానందరెడ్డి, సీనియర్ పాత్రికేయులు బొట్టు శ్రీనివాస్,జమీల్ ,రాజిరెడ్డి, నరసింహారెడ్డి, భీమ్ రెడ్డి తదితర నాయకులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### ధాన్యం కొనుగోళ్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్.




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ధాన్యం కొనుగోళ్లపై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అధికారులకు సూచించారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు.
జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు.
జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాలు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు చేయవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతులకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో 423 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు ధాన్యం కొనుగోళ్ళ ప్రారం భించడం జరుగుతున్నాయని తెలిపారు. కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. అవసరమైన గోదాంలను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్చార్జి పౌరసరఫరాల అధికారి నరసింహారావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు గడువును పొడిగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నియోజకవర్గం ఓటరు నమోదు కార్యక్రమం బిఅర్ఎస్ పార్టీ ప్రతినిధి పొలస నరేందర్
మన ఉమ్మడి కరీంనగర్ -మెదక్ - నిజామాబాద్ - అదిలాబాద్ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కు ఈ నెల 6 వ తేదీతో గడువు ముగియనున్నది పట్టబద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువు చాలా తక్కువగా ఉన్నందున పూర్తి స్థాయిలో పట్టబద్రులు ఓటరు నమోదు చేసుకొనుటకు ప్రభుత్వం నిర్ణయించిన ఈ నెల 6 వ తేదీ వరకు సరిపోనందున మరికొంత గడువును పొడిగించాలని ప్రభుత్వానికి విన్నపము చేస్తున్నాను ఇంకా చాలా మంది పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరు నమోదు చేసుకోవాల్సి ఉన్నది పట్టబద్రుల ఓటరు నమోదు కు ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయించిన గడువు చాలా తక్కువగా ఉన్నందున త్వరగా ఓటరు నమోదు చేసుకోవాలని పట్టభద్రులను కోరుచున్నాను.పట్టబద్రుల ఓటరు నమోదుకు ఫారం -18 ని ఉపయోగించుకోవాలని,పూర్తి స్థాయిలో పట్టభద్రుల నిర్ణీత గడువు లోపున ఓటరుగా నమోదు చేసుకొని త్వరలో జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకో వాలని పట్టభద్రులను కోరుచున్నాను పట్టబద్రుల ఓటరు నమోదు గడువును పొడిగించాలనీ మరొక మారు రాష్ట్ర ప్రభుత్వం తో పాటుగా రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారిని కోరుచున్నాను అని తెలిపారు.

# అంత్యక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు భోజనం: అన్నపూర్ణ స్వచ్ఛంద సేవ సంస్థ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



వేములవాడ పట్టణం మార్కండేయ నగర్ నివాసి నిరుపేద అయిన ఈగ నర్సయ్య మరణించారని అంత్యక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు భోజనం పంపించమని సుంకి రవీందర్ ట్రస్ట్ నెంబర్ కు ఫోన్ చేసి విషయం వివరించగా అంత్యక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు సకాలంలో భోజనం పంపించడం జరిగిందని అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ నిర్వాహకులు తోట లహరి రాజేష్ అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో దురదృష్టవశాత్తూ ఎవరైనా మరణిస్తే ట్రస్ట్ నంబర్ 8919376459కు వారికి సంబంధిత వ్యక్తులు గాని స్థానికులు గానీ ఎవరైనా ఫోన్ చేసి విషయం వివరిస్తే వారి కుటుంబ సభ్యులకు సకాలంలో ఉచితంగా భోజనం పంపించడం జరుగుతున్నదని ట్రస్ట్ నిర్వాహకులు తోట లహరి రాజేష్ అన్నారు.

# క్రీడాకారున్ని అభినందించిన డాక్టర్ మొగుళ్ళపల్లి ఉపేందర్ గుప్తా



**నీలగిరి వార్త హైదరాబాద్:-**
మొగుళ్లపల్లి యూవ సేన ఆధ్వర్యంలో మాలతీ కుమారుడు .విశ్వక్ సాయి ఆసియా పసిపిక్ రోబో కప్ లొ ఇండియా లొ మొదటి స్థానం లభించింది.27 అక్టోబర్‌లొ జరిగిన రోబో కప్ 25 దేశాలు పాల్గొన్నాయి. చైనాలొ జరిగిందిఅందులో 3స్థానం భారత్ దేశంకు సాధించన సందర్భంగా దాతల సహకారంతో ఆర్థిక సహాయం ఉపేందర్ మొగుళ్లపల్లి ఇవ్వడం జరిగింది .సాదించిన సందర్భంగా విశ్వక్ సాయిని సన్మానించిన ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులుడాక్టర్ఉపేందర్ మొగుళ్లపల్లి.

# దేశాయి బీడీ యాజమాన్యం కార్మికులను వేధించడం వెంటనే ఆపివేయాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం లో లేబర్ కమిషనర్ కి దేశాయి బీడీ కంపెనీ కార్మికుల పట్ల వేధింపులు మానుకోవాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది. దేశాయి బీడీ కంపెనీ యాజమాన్యం చేస్తున్నటువంటి దోపిడీ గురించి తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మికుల నుంచి వసూలు చేస్తున్నటువంటి పది రూపాయలు మన కామారెడ్డి జిల్లా పరిధిలో దాదాపు అనేక వేలకు పైగా కార్మికులు పనిచేస్తున్నారు. ప్రతి నెలకు ఒక కోటి 60 లక్షల రూపాయలు పది రూపాయల పేరుతో యాజమాన్యం కార్మికుల శ్రమను దోపిడి చేస్తుంది. కార్మికులు మాకు అన్యాయం జరుగుతుందని అడిగిన కార్మికులను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి తర్వాత బ్రాంచ్లలో చెకింగ్ పేరుతో విలేజ్ కి పోయి కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తూ యూనియన్ ను సంప్రదించొద్దు అని చెప్తూ బెదిరించడం జరిగింది. ఈ పద్ధతి వెంటనే ఆపివేయాలి ఇది ఇలాగే కొనసాగితే మేము తెలంగాణ బీడీ అండ్ సిగర్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గా మేము ఎలాంటి పోరాటాలకైనా సిద్ధమని యాజమాన్యానికి హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కర్రోల్ల సత్యం జిల్లా నాయకులు బోనగిరి శ్రీహరి పాల్గొన్నారు.

## ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులు

- ఎంఈఓ సార్ తో ఉన్న అనుబంధాన్ని అనుభవాన్ని గుర్తు చేసుకున్న ఉపాధ్యాయులు
- ఎంఈఓ గోపాల్ సార్ మంచి సౌమ్యుడు మంచి మాటకారి అని గుర్తు చేసుకున్న సిబ్బంది
- ఘనంగా ఎంఈఓ వీడ్కోలు సమావేశం





**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబు పేట్ మండల కేంద్రంలో శనివారంపి ఆర్ టి యు, టి యు టి ఎఫ్, టీఎస్ యుటిఎఫ్, తపస్ సంఘాల ఆధ్వర్యంలో ఎంఈఓ గోపాల్ వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ సంఘాల నాయకులు, ఆయా గ్రామాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నవబుపేట్ మండల పరిధిలో గత తొమ్మిది సంవత్సరాలుగా ఎం ఈ ఓ గా విధులు నిర్వహిస్తూ వృత్తిరీత్యా అందరితో మమేకమై పాఠశాలల అభివృద్ధి కోసం ఎంతో శ్రమించడం జరిగిందన్నారు. పాఠశాల విద్యార్థుల పట్ల, ఉపాధ్యాయుల పట్ల ప్రేమపూర్వకంగా ఉంటూ ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించే విషయంలో తగిన సూచనలు ఇచ్చేవారని తెలిపారు. మండల పరిధిలోని ఈ పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తన పరిధిలో ఉన్న వాటిని పరిష్కరించేందుకు కృషి చేసేవారని అన్నారు. వికారాబాద్ మండలం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాపూర్ తాండకు ప్రధానోపాధ్యాయునిగా, ఎంఈఓ గా బదిలీ పై వెళ్లడం ద్వారా నవబుపెట్ మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కలిసి వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వీడ్కోలు సమావేశంలో ఎంఈఓ గోపాల్ కు వీడుకోలు చెబుతూ నూతనంగా మండల ఎంఈఓ గా బాధ్యతలు చేపట్టినఅబ్దుల్ రెహమాన్ కు స్వాగతం పలికారు.ఒక నవాబుకు వీడ్కోలు,మరో నవాబుకు వెల్కమ్ అని కొనియాడారు. ఇలాంటి వ్యక్తి ఎంఈఓ గా ఇంతకాలం మన మధ్యలో ఉండటం చాలా గర్వించదగ్గ విషయమన్నారు. ఉపాధ్యాయుల పట్ల, విద్యార్థుల పట్ల మంచి మనసున్న మహారాజని కొనియాడారు. వృత్తిపరంగా బదిలీపై వెళ్లడం సహజమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు,టి యు టి ఎఫ్,టీఎస్ యుటిఎఫ్, తపస్ సంఘాల నాయకులు, మండల పరిధిలోని ఆయా గ్రామాలను ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కేజీబీవీ పాఠశాల సిబ్బంది, మోడల్ స్కూల్ పాఠశాల సిబ్బంది, మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు హెచ్ఐవి /ఎయిడ్స్ పైన అవగాహన పెంచుకోవాలి

### అదనపు జిల్లా కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖలోని ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో యూత్ ఫెస్ట్ లో భాగంగా పాఠశాల విద్యార్థులకు, మరియు కళాశాల విద్యార్థులకు హెచ్ఐవి/టీబి, రక్తదానం పైన జిల్లా స్థాయి రెడ్ రన్, క్విజ్ పోటీలు డ్రామా మరియు రీల్స్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతివిభాగం నుండి మొదటి ప్రైజ్ (1000 రూపాయలు క్యాష్ ప్రైజ్, ద్వితీయ స్థానం (750 రూపాయలు క్యాష్ ప్రైజ్, అలాగే తృతీయ స్థానం (500క్యాష్ ప్రైజ్ లు ను ఈ రోజు అదనపు జిల్లా కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీద విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి డా.రాధిక, డిపిఎం సుధాకర్ ,డి ఏ ఏ మహేష్ అలాగే సౌత్ క్యాంపస్ ప్రొఫెసర్ అంజయ్య,విద్యార్థులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ,ఎస్ ఆర్ కె డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు టీచర్లు లెక్చరర్స్ పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన తారీకు అన్సారి





**నీలగిరి వార్త:**

సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొవ్వూరు జగన్ నివాసానికి విచ్చేసిన తారీకు అన్సారి తెలంగాణ స్టేట్ మైనార్టీ కా చైర్మన్. తర్వాత జగన్తో భేటీ అయిన తారీకు అన్సారి. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కూడా పాల్గొనడం జరిగింది.

## నిబద్ధత నిజాయితీ కలిగిన కార్యకర్తను కోల్పోయాం

### సుజాత మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 2:**

నిబద్ధత నిజాయితీ కలిగిన చురుకైన కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని సుజాత మృతి తమ పార్టీకి తీరని లోటని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం నగరంలోని వైయస్సార్ నగర్ కాలనీకి చెందిన చింతల సుజాత శనివారం ఉదయం అదే ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందింది. మృతి విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో చురుగ్గా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయంలో కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఆమె మృతి తనను కలచి వేసిందని పేర్కొన్నారు. సుజాత ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. కుటుంబ సభ్యులకు తన



ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నట్లు పేర్కొన్నారు

**నివాళులు అర్పించిన దయాకర్ రెడ్డి**

సుజాత మృతి విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## మన ఊరు - మన బాధ్యత కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిన బీపీ నాయక్

### పల్లె పరిశుభ్రతకు శనివారం కొంత సమయాన్ని కేటాయిద్దాం

### గ్రామాలకు పూర్వ వైభవం తీసుకురావడమే ధ్యేయం

**ఖమ్మం (బోనకల్), నీలగిరి వార్త నవంబర్ 2:**

పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ గ్రామాలకు పూర్వ వైభవం తీసుకురావాలనే దృఢ సంకల్పంతో మన ఊరు మన బాధ్యత అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది ఒక బృహత్కర కార్యక్రమమని ప్రతి శనివారం మన గ్రామాన్ని మనం పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రతి ఒక్కరు నడుంబిగించాలని, ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చిన మేరకు స్థానిక యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి మన ఊరు మన బాధ్యత ఆరంభ కార్యక్రమంలో పాల్గొన్నారని, ఇది చాలా ఆనందకర విషయమని అన్నారు. ఇందులో పాల్గొన్నవారు ఒక్కొక్కరు మరో ముగ్గురికి ఈ కార్యక్రమం గురించి తెలియజేసి భాగస్వాములు అయ్యేలా ఛాలెంజ్ చేస్తారని, అవతలివాళ్లు ఆ ఛాలెంజ్ని స్వీకరించి మన ఊరు మన బాధ్యత కార్యక్రమంలో పాలుపంచుకుంటారని తెలియజేశారు. సేవాలాల్ జండా గద్దె నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమం పాఠ



శాలలు, అంగన్వాడీ కేంద్రాలు జోడిస్తూ బోనకల్ సెంటర్ వరకు కొనసాగి పేరుకుపోయిన చెత్తను, ముళ్ళ కంపలను, దీపావళి పండుగ తర్వాత ఏర్పడిన చెత్తాచెదారాన్ని పరిశుభ్రం చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం మరింత పకడ్బందీగా ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జై సేవాలాల్ యూత్ సభ్యులు, మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగంలో వైద్యం సేవలను పెంచాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 2: విద్య, వైద్యం రంగాలను పూర్తిగా ప్రభుత్వ పరం చేయాలని, ప్రధానంగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా వున్న వైద్యులు, మరియు నర్సుల పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ప్రతి నెలా ఒక ప్రత్యేకమైన హెల్త్ డాక్టర్ తో ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. శనివారం మంచికంటి భవన్ లో సిపిఎం ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బిపి, షుగర్ మెడికల్ క్యాంపు విజయవంతం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన నున్నా నాగేశ్వరరావు మెడిసిన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా ఉచితంగా ఖమ్మం జిల్లాలో నడుస్తున్న ఏకైక మెడికల్ క్యాంపు ఇదే అని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ప్రతి మనిషి ఆరోగ్యంగా వుండాలంటే పౌష్టికాహారం అవసరం ఉందని, ఆరోగ్యకరమైన జీవితాలను ఇవ్వాలని బాధ్యత ప్రభుత్వానిదే అని తెలిపారు. క్యాన్సర్, హార్ట్ తదితర రోగాలు ఈమధ్య కాలంలో బాగా పెరిగాయి అని, వీటికి చికిత్స కోసం ప్రయివేటు ఆసుపత్రికి వెళితే ఆస్తులు అమ్ముకునే స్థితికి వచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను రక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం న్యూరో



ఫిజీషియన్ డాక్టర్ జడల రణధీర్ రోగులను పరీక్షించి రెండు వందల మంది పేషెంట్లకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కంటి పరిక్షలు, షుగర్, బిపి సేవలను ఉచితంగా నిర్వహించారు. అనంతరం బిపి షుగర్ కు నెలకు సరిపడా మందులు అందించారు. ప్రముఖ డాక్టర్ రాజేష్ చెవి, ముక్కు, గొంతు వైద్య సేవలు అందించారు. ప్రముఖ డాక్టర్ సి.భారవి, డాక్టర్ రావిళ్ళ రంజిత్, డాక్టర్ కొల్లి అనుదీప్ ,డాక్టర్ పి సుబ్బారావు , డాక్టర్ జెట్ల రంగారావు పేషెంట్లను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, బి వి కె ట్రస్ట్ మేనేజర్ వై.శ్రీనివాసరావు, పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, ఎం సుబ్బారావు, పి.ఝాన్సీ, అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం , నర్రా రమేష్, పి వాసు, మల్లికార్జున్ రెడ్డి, గుమ్మడి బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీ సభ్యత్వ నమోదు



**నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 2:**

కామరెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం కేంద్రంలో ఈరోజు బహుజన సమాజ్ పార్టీ సభ్యత కార్యక్రమం ఎల్లారెడ్డి పట్టణ కామిటి అధ్యక్షులు మార్లు సాయిబాబు ఆధ్వర్యంలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా బహుజన సమాజ్ పార్టీ, జిల్లా సీనియర్ నాయకులు హరిలాల్, సిద్ది రాములు, నవీన్, పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో టౌన్ ఉపాధ్యక్షులు , కూసుల కంటి సాయిలు,బాగయ్య బాలరాజు, బాలయ్య బాలరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ చైర్పర్సన్ శ్రీనివాసరావు



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానంలో రాజన్న ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నాగిరెడ్డి మండపం లో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు ఆలయ పర్యవేక్షకులు బి తిరుపతి రావు శాలువా కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు వారి వెంట పిఆర్ఓ ఎడ్ల శివ సాయి వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్ ఆలయ సిబ్బంది ఉన్నారు.

## కుల గణన సర్వే ప్రాథమిక పాఠశాల సిబ్బందికి మాత్రమే కేటాయించడం అన్యాయం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కుల గణన సర్వే ప్రాథమిక పాఠశాల సిబ్బందికి మాత్రమే కేటాయించడం అన్యాయమని పిఎస్హెచ్ఎంఏ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఇందూరి రమేష్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పందిరి రాజేష్ లు శనివారం ఓ ప్రకటనలో ఖండించారు. ప్రాథమిక పాఠశాల బలోపేతం చేయవలసింది పోయి ఈ సర్వేను చేయించడం ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసే విధంగా ఉందన్నారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలోని విద్యార్థులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపై పునరాలోచన చేసి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు కూడా ఈ కుల గణన సర్వేను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## నాడు నా బడి 400 మందితో కళకళలాడింది

### నేడు 40 మందితో బోరున విలపిస్తుంది

### ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఎర్ర మహేందర్

నేడు ఆత్మీయ సమ్మేళనాలతో అలసిపోతున్న గురువులు. నాడు ఆటపాటలతో అలరిస్తూ... విద్యాబుద్ధులు నేర్పుతూ మా భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఏనాడూ అలసటగా కనిపించలేదు. అనునిత్యం నూతన విద్యార్థిగా కొత్త కొత్త విషయాలు నేర్చుకొని అవన్నీ మాకు అందిస్తూ.... పిల్లల్లా మాతో కలిసి ఆటలు ఆడిస్తూ... పాటలు పాడుతూ.... పాడిస్తూ.... భవిష్యత్తు పాఠాలు నేర్పిన గురువులు మా పేదరిక పరిస్థితులను అర్థం చేసుకొని నోట్ బుక్కులు పెన్నులు ఉన్నా లేకపోయినా ఉన్న దాంట్లో సర్ది పెడుతూ చదువు చెప్పారు. ఊరు వీధుల్లో తిరిగి మమ్మల్ని వెతికి వెతికి పట్టుకొచ్చి తరగతి గదిలో కూర్చోబెట్టారు ఎందుకంటే మా భవిష్యత్తు అంటే వాళ్లకు శ్రద్ధ మమ్మల్ని భావి భారత పౌరులను తీర్చిదిద్దడం వల్ల బాధ్యతగా భావించారు.

**బడి గోసపడుతుంది**

మేము ఆడి పాడిన పాఠశాల మైదానం నేడు ఎడారిల తలపిస్తుంది. ఆడే పిల్లలు ఎవరూ లేక మేము కూర్చొని చదువుకున్న తరగతి గదులు మేడువారి పోయాయి పిల్లలు అల్లరి చప్పుడు లేక మా తరగతి గది బోర్డు గరుకు పట్టిపోయింది గాయపకు బొగ్గు దంచి తెచ్చి పెట్టే పిల్లలు కనబడక. మా చేతి మీద ఎర్రసార్కులు పెట్టిన కట్టే మూలకు కూర్చుని ములుగుతున్నది నా బాధ్యత కాలం చెల్లిపోయింది అని.

**బడుల బలోపేతంలో మనకు బాధ్యత లేదా**

ఈనాడు ఉన్న కొద్ది మంది విద్యార్థులతో గదికి ఇద్దరు ముగ్గురిని కూర్చోబెట్టలేక ఉన్న కొద్ది మంది ఉపాధ్యాయులతో సర్దుబాటు చేయలేక అందరిని ఒకే దగ్గర కూర్చోబెట్టి కలగలిపి పాఠాలు చెప్పడంలో కొత్త పరీక్షను ఎదుర్కొంటున్న నేటి తరం ఉపాధ్యాయులు అయినా ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా కొద్ది మంది విద్యార్థుల భవిష్యత్తు కు భరోసామేమని తాపత్రయ పడుతున్న నేటితరం గురువులకు మనం ఎలా సహకరించగలం... ? మనబడిని ఎలా బ్రతికించుకోగలం...?

**ఏది విలువైన సంపద**

తాత ముత్తాతలు సంపాదించి పెట్టిన ఆస్తుల కాపాడుకోవడం కోసం తహతహలాడుతున్నాం. కానీ మన నుండి ఎవరు దోచుకోలేని విద్యాబుద్ధులతో మేదస్సు సంపదనిచ్చిన మనబడిని కాపాడడం కోసం మనం ఏం చేస్తున్నాం....?




విద్యార్థుల ప్రేమాభిమానాలతో అలసిపోతున్న ఉపాధ్యాయులు నిత్య ఆత్మీయ సమ్మేళనాలతో ఉపాధ్యాయులను ఆ బడి పిల్లలందరం రోజు ఒక ఫంక్షన్ హాల్ కు పిలుస్తూ. శాలువా కప్పి దండం పెడితే సరిపోతుందా రుణం తీరిపోతుందా?... గురువు హృదయం బరువెక్కుతోంది. మనము కప్పిన శాలువాలతో వేసిన దండాలతో కాదు. మనం చదివిన పాఠశాల ఎందుకు బోరున విలపిస్తుందో మనం ఆలోచించక పోవడం వల్ల వాళ్ల కష్టానికి ప్రతిఫలంగా మనకు జీవితాన్నిచ్చిన ప్రభుత్వ పాఠశాలను కాపాడకపోతే మన రుణం తీరిపోతుందా....? ఆలోచించండి మిత్రులారా...

**లో... లో... తిమ్మప్ప... లోడు తేరా మల్లప్ప ..... మర్చిపోలేనిది**

అన్ని తరగతుల విద్యార్థులందరినీ గ్రౌండ్లో రౌండ్ గా కూర్చోబెట్టి ఒక్కరిని లేపి వాళ్ల చేతికి సార్ తువ్వాలను లోడ్డులా పేని ఉరికిపిస్తూ విద్యార్థులు అందరి తో లో.. లో.. తిమ్మప్ప..లోడు తేరా మల్లప్ప.... అనే పాట పాడిపిస్తూ అది ఎవరి దగ్గర వేస్తే వాళ్ళు లేసి మల్ల పరిగెత్తడం ఆనాడు విద్యార్థులకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చేది. ఇట్లాంటి అనేక ఆటలు నాడు ఆడుకున్నాము మాకు మా ఉపాధ్యాయులు అట్లా ఆడించారు. అవన్నీ ఇప్పుడు కనుమరుగవుతు.. మైదానంలో ఆడాల్సిన ఆటలన్నీ సెల్ఫోన్లలో ఆడుతున్న రోజులు ఇవి రోజులు మారాయి నేడు టెక్నాలజీ అప్డేట్ అయ్యింది కానీ అది అభివృద్ధి కోసం వాడుకోవాలి తప్ప వినాశనానికి దారి చూపకూడదు సెల్ ఫోన్లు రావడంతో నేటి తరం పిల్లలు ఆటలకు దూరం అవుతున్నారు.

**సౌకర్యాలు లేకపోయినా సమయానికి వచ్చే ఉపాధ్యాయులు**



కాలినడకన బడికి వచ్చే పంతులు నాడు..

సరైన రోడ్డు, రవాణా సౌకర్యం లేక పోయిన వర్షాకాలంలో ఉరుములు ఉరిమిన , మెరుపులు మెరిసిన మోకాళ్ళ దాకా పయింట్ మడుచుకొని ఒక చేతిలో టిఫిన్ , చెత్రీ మరో చేతిలో చెప్పులు పట్టుకొని వాగులు వంకలు దాటుకొని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మా కన్నా ముందే బడికి వచ్చే పంతులు మాకు ఉన్నారని చెప్పుకోవడం మాకు ఎంతో గర్వకారణం.

**మా ఊరికి తెలిసింది ఒకటే బడి అప్పుడు అది ప్రభుత్వ బడి**

ఇప్పుడు కొత్త కొత్త పేర్లతో టెక్నోలు , టాలెంట్లు, నారాయణ, చైతన్య పేర్లతో.. ప్రైవేట్, కార్పొరేట్ బడులు వచ్చి చదువును సంతలో వ్యాపారంగా మార్చాయి. కావున చదువు అనేది అందరి హక్కు కాబట్టి. చదువు అందరికీ అందుబాటులో ఉండాలని. ఒకటే విద్యా విధానం కొనసాగాలని అందుకు మనందరం కృషి చేయాలని మనందరికీ జీవితాన్నిచ్చిన ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం! పేద వర్గాల విద్యార్థుల జీవితాల్లో వెలుగును నింపుదాం!!